
## మెట్టుగూడ తార్నాకలో అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన జీహెచ్ఎంసీ అధికారులు



మెట్టుగూడలోని ఓ అపార్ట్‌మెంట్ గోడలను కూల్చివేయిస్తున్న జీహెచ్ఎంసీ సిబ్బంది

**మెట్టుగూడ, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:**
తార్నాకలో నిభందనలకు విరుద్ధంగా వేసిన ఓ షెడ్‌ను సికింద్రాబాద్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు శుక్రవారం కూల్చివేశారు. అదేవిదంగా మెట్టు గూడలోని ఓ అపార్ట్‌మెంట్ గోడలను కూడా తొలగించారు. ఏసీపి రజిత ఆదేశాలమేరకు టీపీఎస్ సరిత సిబ్బందితో రెండు చోట్ల నిర్మాణాలను కూల్చివేశారు. నిబందనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన నిర్మాణాలను తొలగిస్తామని సెక్షన్ ఆఫీసర్ సరిత పేర్కొన్నారు. ఈ కూల్చివేతలో సిబ్బంది చందు, ఆంజనేయులు, నాగయ్య, ప్రకాష్, మౌనిక, చంద్రశేఖర్ తధితరులు పాల్గొన్నారు.



హైదరాబాద్ వార్త



# రోడ్డు ప్రమాదంలో ఎమ్మెల్యే లాస్య నందిత మృతి

- -కడచూపుకు తరలివచ్చిన అభిమానులు,కార్యకర్తలు
- -కన్నీరు మున్నీరైన కుటుంబ సభ్యులు
- -అధికార లాంఛనాలతో అంత్యక్రియలు





**హైదరాబాద్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త**
నగరంలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. శుక్రవారం తెల్లవారుజామున పటాన్‌చెరు ఓఆర్ఆర్ వద్ద కారు అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందారు.సంఘటన స్థలానికి చేరుకున్న అక్కడి పోలీసులు ఆమె మృతదేహాన్ని పటాన్ చెరులోని అమేథా ఆసుపత్రికి తరలించారు. కాగా అక్కడి నుంచి లాస్య మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. అస్పత్రికి చేరుకున్న ఆమె సోదరి నివేదిత గుండెలవిసేలా రోదించారు. 'సారీ రా' అంటూ కన్నీరు మున్నీరయ్యారు. గాంధీ ఆస్పత్రిలో పోస్ట్ మార్టమ్ పూర్తి అయ్యాక..లాస్య నందిత భౌతిక కాయాన్ని కార్ఖానాలోని ఆమె సొంత ఇంటికి తలరించారు. దీంతో ఆమె నివాసంలోనూ కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. లాస్య నందితను కడసారి చూపు చూసేందుకు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. విగతజీవిగా పడివున్న లాస్యను చూసి ఆమె అభిమానులు, కార్యకర్తలు రోదించారు. లాస్య నందిత మృతితో కుటుంబ సభ్యులు, పార్టీ నేతలు కన్నీరు మున్నీరయ్యారు.సంగారెడ్డి జిల్లా సదాశివపేటలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొని తిరిగి వస్తుండగా ప్రమాదం జరిగింది. పటాన్‌చెరు, సుల్తాన్‌పూర్ వద్ద ఓఆర్ఆర్‌పై ఆమె ప్రయాణిస్తున్న కారు ముందు వెళ్తోన్న టిప్పర్‌ను ఢీకొంది. ఆపై నియంత్రణ కోల్పోయి రెయిలింగ్‌ను ఢీకొట్టింది.కారులో ఎమ్మెల్యే సీటు బెల్టు పెట్టుకోకపోవడంతోనే ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తున్నది.ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన డ్రైవర్ పరిస్థితి విషమంగా ఉంది. లాస్య నందిత వయస్సు 37. బిఆర్ఎస్ యువ ఎమ్మెల్యే మృతి పట్ల నగరంలో విషాదం నెలకొంది.

-మిగతా వివరాలు 3వ పేజీలో..

## చేవెళ్ల గడ్డపై కాషాయం జెండా ఎగురవేసి తీరుతాం



విజయ సంకల్ప యాత్రలో భాగంగా రాజేంద్రనగర్‌లోకి వచ్చిన చేవెళ్ల పార్లమెంట్ బస్సుయాత్రలో పాల్గొని ప్రసంగిస్తున్న కాంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్‌రెడ్డి.

**నార్సింగి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :**
వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో చేవెళ్ల గడ్డపై కాషాయం జెండాను ఎగురవేసి తీరుతామని రాజేంద్రనగర్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. విజయ సంకల్ప యాత్రలో భాగంగా శుక్రవారం చేవెళ్ల పార్లమెంట్ బస్సు యాత్ర రాజేంద్రనగర్,కాటేదాన్, అత్తాపూర్ మీదుగా నార్సింగికి చేరుకుంది. రాష్ట్ర బిజెపి శాసన సభ పక్షనేత మహేశ్వర్‌రెడ్డి, అధికార ప్రతినిధి రాణి రుద్రమ, విఠల్, మాజీ పార్లమెంట్ సభ్యులు, బిజెపి ఎంపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డిలతో కలిసి తోకల ఈ యాత్రలో పాల్గొన్నారు. దారి పొడవునా బిజెపి అభిమానులు రథయాత్రపై, అభిమాన నాయకులపై పూల వర్షంను కురిపించారు. భారీ వేదికలను ఏర్పాటు చేసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో భారతదేశం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. మోడీ తీసుకున్న అనేక సంస్కరణల వలన ఇప్పుడు భారత్ రక్షణ, దౌత్యం, భద్రత, పారిశ్రామిక రంగాలలో వేగంగా దూసుకెళ్తుందని, ప్రపంచమంతా కోడై కూస్తుందన్నారు. పదేళ్ల అధికారంలో ఉన్నా ఒక్క చిన్న స్కాం కూడా లేకుండా, అవినీతికి తావివ్వకుండా దేశంను విశ్వగురువుగా నిలుపుతున్నారని వివరించారు. ఇప్పుడు కొనసాగుతున్న మంచి పనులు పూర్తయ్యి, దేశం మరింతగా అభివృద్ధి చెందాలన్నా, దేశ ప్రజలంతా సురక్షితంగా ఉండాలన్నా మూడోసారి మోడీ నాయత్వం కోసం కమలం గుర్తుపై ఓట్లు వేసి భారీ మెజారిటీతో బిజెపి అభ్యర్థులను గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. అయోధ్య రామ మందిర నిర్మాణం, 370.ఆర్టికల్ రద్దు, వేల కిలోమీటర్ల జాతీయ రహదారుల నిర్మాణం, ఫ్లైఓవర్లు, అంతరిక్ష పరిశోధనలు ఇలా అనేక సంచలన నిర్ణయాలు తీసుకొని శత్రు భీకరంగా దేశంను మారుస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మహాలింగంగౌడ్, వై.శ్రీధర్, మల్లారెడ్డి, బాల్‌రెడ్డి, సంగీత, నరేందర్‌రెడ్డి, మల్లారెడ్డి, బిక్షపతి యాదవ్, మహేష్ యాదవ్, బీరప్ప తదితరులు పాల్గొన్నారు.

## మాఘమాసం సందర్భంగా బల్కంపేట ఎల్లమ్మకు పుష్పాలంకరణ



**సంజీవరెడ్డి నగర్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త**
మాఘమాసం సందర్భంగా శుక్రవారం బల్కంపేట ఎల్లమ్మను రంగురంగుల పువ్వులతో, పట్టు వస్త్రాల తో, నిమ్మకాయ దండలతో ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనార్థం వచ్చినటువంటి భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ ఈఓ కుంట నాగరాజు, ఆలయ చైర్మన్ సాయిబాబాగౌడ్, పాలకమండలి సభ్యులు ఆంజనేయులు యాదవ్, ఆలయ సిబ్బంది నిరంతర పర్యవేక్షణలో ఉన్నట్లు ఈఓ నాగరాజు తెలిపారు.

## నియంతృత్వ మోడీ ప్రభుత్వం గద్దె దిగాలి : సిఐటియు



నిరసన కార్యక్రమంలో పాల్గొన్న సిఐటియు జిల్లా నాయకులు

**నిజాంపేట్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త**
భారత రైతాంగం న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సాగిస్తున్న పోరాటంపై మోడీ ప్రభుత్వం యుద్ధాన్ని తలపించే విధంగా, శత్రుసంహారం చేస్తున్న రీతిగా యువరైతును హతమార్చిందని, నియంతృత్వ మోడీ ప్రభుత్వం గద్దె దిగాలని సిఐటియు జిల్లా నాయకులు ఎం.చంద్రశేఖర్ పేర్కొన్నారు. శుక్రవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పోరేషన్ ప్రగతి నగర్ సిఐటియు ఆటో స్టాండ్ వద్ద సిఐటియు బాచుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఎన్.బాలాపీరు రైతు సంఘం నాయకుల బ్రహ్మానందం, కృష్ణరావు, సిఐటియు ఆటో యూనియన్ నాయకులు మహేష్‌రెడ్డి, బాబునాయక్, వెంకటేష్, ప్రకాష్, సంజీవ్, ఇర్ఫాన్, శ్రీను, నరసింహా, లంబు అక్తర్, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# సీట్ బెల్ట్ ..ప్రాణదాతే..

- -వాహన ప్రయాణాల్లో వినియోగం తప్పనిసరి
- -అసౌకర్యం అనుకుంటే ప్రాణాలకే ముప్పు
- -ప్రమాదాల సమయంలో కీలక పాత్ర

**హైదరాబాద్,ఫిబ్రవరి 23,ప్రభాతవార్త:**
"యాక్సిడెంట్ అంటే ..బైకో ,కారో రోడ్డుమీద పడిపోవడం కాదు..ఒక కుటుంబం మొత్తం రోడ్డున పడిపోవడం "ఓతెలుగు సినిమా డైలాగ్ ఇది. కానీ ఇందులో జీవితం ఉంది. రోడ్డుప్రమాదంలో కుటుంబ పెద్దప్రాణాలు కోల్పోతే ..మొత్తం కుటుంబమే అనాథ అవుతుంది. అందుకే ..రోడ్డెక్కామంటే గమ్యం చేరేవరకు అప్రమత్తంగా ఉండాల్సినదే..కానీ చాలామంది అంతులేని నిర్లక్ష్యం వహిస్తుంటారు. చిన్నసీటుబెల్టు ప్రాణాన్ని కాపాడుతుందని..కుటుంబాన్ని రోడ్డున పడకుండా ఆపుతుందని తెలిసినా లైట్ తీసుకుంటారు. ఈనేపథ్యంలో ఎమ్మెల్యే లాస్యనందిత మృతికి ప్రధాన కారణం సీటు బెల్టుపెట్టుకోకపోవడమేన్న చర్చ జరుగుతుంది. వాస్తవానికి మోటారు వాహన చట్ట నిబంధనల ప్రకారం ద్విచక్రవాహనదారులు హెల్మెంట్..కార్ల ఇతర వాహనాలను నడిపేవారు సీటు బెల్ట్ ధరించడం తప్పనిసరి. కానీ ఎక్కడ చూసినా ఈనిబంధనలు పూర్తిస్థాయిలో అమలు కావడం లేదు. నగరాల్లో ప్రయాణిస్తున్నప్పుడు వాహనదారులు ట్రాఫిక్ పోలీసుల జరిమానాలకు భయపడి సీట్‌బెల్ట్ ధరిస్తున్నా హైవేలపై ప్రయాణాల్లో మాత్రం సీట్‌బెల్ట్‌పెట్టుకోవడం లేదు. కొన్ని సందర్భాల్లో డ్రైవింగ్ సీట్లో కూర్చునేవారు మినహా వారు వాటిని ఉపయోగించట్లేదు. సీట్‌బెల్ట్ ధరించకపోతే అలారం మోగేలా కార్ల తయారీ కంపెనీలు సాంకేతికను అభివృద్ధి చేశాయి. దీన్ని తప్పించుకోవడానికి చాలామంది సీట్‌బెల్ట్ బకెల్‌ను దాని సాకెట్‌లో పెట్టి బెల్ట్‌ను మాత్రం తమకు,సీటుకు మధ్య ఉంచుతున్నారు. అయితే ఈబకెల్స్ ద్వారా అలారం మోగకుండా ఆపినా ప్రమాదం జరగకుండా ఆపలేమని పోలీసులు అంటున్నారు.

### సీటుబెల్ట్ ధరించకుంటే..

నిర్ణీత వేగంతో వెళ్తున్న కారులో ప్రయాణికులు స్థిరంగా కూర్చున్నప్పటికీ వాహనం దేన్నయినా గుద్దుకున్నా లేదా హఠాత్తుగా వేగాన్ని కోల్పోయినా అందులోని వారు అదేవేగంతో ముందుకు వెళ్తారు. ఫలితంగా ముందుసీటు, వెనక సీట్లలో కూర్చున్నవారు అద్దం తదితరాలను అత్యంత వేగంగా ఢీకొంటారు. ఒక్కోసారి వాహనం పల్టీకొడితే అద్దాల్లోంచి లేదా డోర్ ఊడిపోతే అందులోంచి బయటకు ఎగిరిపడతారు. ఫలితంగా తల, ముఖం, తదితర చోట్ల తీవ్ర గాయాలై మరణిస్తుంటారు.



### సీటుబెల్ట్ ధరిస్తే..

సీటు బెల్ట్ ధరించి ప్రయాణిస్తున్నప్పుడు ఎదురుగా వస్తున్న వాహనాన్ని ఢీకొన్నా లేదా కారు పల్టీలు కొట్టినా ఒక్కసారిగా బ్రేక్ వేయాల్సి వచ్చినా ప్రయాణికులు వాహనంలోంచి ఎగిరిపడకుండా కాపాడుతుంది. ముఖ్యంగా ప్రయాణికులు డ్యాష్‌బోరుడ్డ లేదా ముందుసీటన్లకు గుద్దుకోకుండా సీట్‌బెల్ట్ వ్యతిరేక శక్తిని ప్రయోగిస్తుంది. ఫలితంగా ప్రయాణికులు మృత్యువాత పడకుండా కేవలం గాయాలతో బయటపడే అవకాశం ఎక్కువగా ఉంది.

### ఒక్కోసారి ఎయిరబ్యాగ్స్ ఉన్నా...

అత్యాధునిక భద్రతా ప్రమాణాలు ఉండే కార్లు సైతం కొన్ని సందర్భాలలో ప్రయాణికుల ప్రాణాలు కాపడలేవని నిపుణులు చెబుతున్నారు. మితిమీరిన వేగమే అందుకు కారణమని విశ్లేషిస్తున్నారు. కొన్ని ప్రమాదాల్లో ఎయిర్ బ్యాగ్స్ స్పెన్సర్లు యాక్టివేట్ అయ్యి ,తెరుచుకోవడానికి కొంత సమయం పడుతుందని..సాధారంగా ఇది 0.05 సెకన్లుగా ఉంటుందని పేర్కొంటున్నారు వాహనం మితిమీరిన వేగంతో ఉన్నప్పుడు ఈసమయంలోపే డ్రైవర్ స్టీరింగ్ వరకు, పక్కసీట్‌లో ఉన్నవారు డాస్‌బోర్డువరకు ప్రయాణించి బలంగా ఢీకొట్టడం జరగుతుందని వివరిస్తున్నారు.

### వెనక కూర్చునే వారు మినహాయింపు కాదు..

గతంతో పోలిస్తేకార్లలో సీటుబెల్టు ధరించడం గురించి అవగాహన పెరిగింది. అయితే అది ముందుసీట్లో కూర్చున్న వాళ్లకే పరిమితమవుతమవుతుంది. వెనక సీట్లో కూర్చునే వారికి తమకు నిబంధనలు వర్తించవని ఫీల్‌అవుతారు. 2021లో నిర్వహించిన ఓసర్వేలో వెనకవైపు ఉండే ప్రయాణికులను సర్వే చేయగా ..7శాతం మందే సీటుబెల్ట్ ధరిస్తున్నట్లు వెల్లడైంది. ఇటీవల లోకల్ సర్కిల్స్ అనే సంస్థ సర్వేలో భాగంగా వేలమందిని ఆరా తీయగా ..70శాతం మంది వెనకవైపు ఉండే వాళ్లు సీటు బెల్ట్ "ధరించే లే"అని చెప్పడం గమనార్హం. వాస్తవానికి కేంద్ర మోటార్ వాహన నిబంధనల్లో 138(3) నిబంధన కింద వెనక సీట్లో కూర్చునేవారు సీట్‌బెల్ట్ పెట్టుకోవాల్సిందే. లేదంటే వెయ్యిరూపాయలు జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. దురదృష్టవశాత్తు దీనిగురించి అవగాహన ఉన్నవారు అంతంత మాత్రమే. అందుకే ముందు సీటు ప్రయాణికులతోపాటు వెనక సీట్లకు కూడా సీట్‌బెల్ట్ బీప్ వ్యవస్థను తప్పనిసరి చేయాలని ప్రభుత్వం యోచిస్తుంది.

## ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేయాలి : ఎమ్మెల్యే గాంధీ

**వివేకానంద నగర్ కాలనీ, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త**
ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేయాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. శుక్రవారం వివేకానందనగర్ డివిజన్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో డివిజన్‌లోని ట్రాఫిక్ సమస్యలపై మాజీ కార్పోరేటర్ మాధవరం రంగారావు, కూకట్‌పల్లి ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసులు, కాలనీ సభ్యులతో ట్రాఫిక్ సమస్యల నియంత్రణ కొరకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వివేకానందనగర్ కాలనీ, సప్తగిరి కాలనీ, భాష్యం స్కూల్ వద్ద, సౌత్ ఇండియా షాపింగ్‌మాల్, ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని శుభోదయ కాలనీ, నవోదయ కాలనీలలో నెలకొన్న ట్రాఫిక్ సమస్యల పరిష్కారాన్ని తక్షణమే తగు చర్యలు తీసుకోవాలన్నారు. వాహనాల రద్దీ వలన ఉదయం, సాయంత్రం వేల రహదారులు నిత్యం రద్దీగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ట్రాఫిక్ సమస్య చాలా తీవ్రంగా ఉందని, పాఠశాలకు వెళ్ళే విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజలు ట్రాఫిక్ వలన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గంటల కొద్దీ రోడ్డుపైన ఉండవలసి వసుత ందని, ట్రాఫిక్ సమస్యకు వెంటనే పరిష్కారం చూపాలని, ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి పెట్టాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ట్రాఫిక్‌పైన అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివేకానందనగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవరెడ్డి, పలు కాలనీవాసులు శర్మ, మల్లయ్య, హర్ష, రాజీరెడ్డి, ప్రవీణ్, శివశంకర్, మదన్, సత్యనారయాణ, అల్లురయ్య, స్వరూపానంద్, శ్యామ్‌కుమార్, హేమచందర్, వినోభా, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాంధీ

## ఎమ్మెల్యే లాస్య నందిత అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది

### -ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త**
ఓఆర్ఆర్‌పై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని కొన్ని రోజుల క్రితం ఆమె తండ్రి సాయన్న మరణం మరువకముందే కుటుంబంలో ఇలా జరగడం చాలా బాధాకరమైన విషయమని కూకట్‌పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఎంతో భవిష్యత్తు ఉన్న లాస్య నందిత ఇలా రోడ్డు ప్రమాదంలో నిజంగా ఇప్పటికీ నమ్మశక్యంగా లేదని చెప్పారు. ఈ సందర్భంగా సాయన్న కుటుంబంతో ఉన్న అనుబంధాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. ఎంతో సౌమ్యంగా అందరినీ అన్నా అంటూ పలకరిస్తూ చిరునవ్వులు చిందిస్తూ కళ్ళముందు కనిపించే లాస్య నందిత ఇక లేదు అన్న వార్త జీర్ణించుకోలేకపోతున్నామని విచారం వ్యక్తం చేశారు. భగవంతుడు ఆ కుటుంబానికి ధైర్యాన్ని ప్రసాదించి ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నానని కృష్ణారావు తెలిపారు.

## దేశానికి రాహుల్‌గాంధీ నాయకత్వం అవసరం

**-ఎన్ఆర్ఐ కాంగ్రెస్‌నేత చింతా ప్రవీణ్‌కుమార్**



రాహుల్‌గాంధీతో చింతా ప్రవీణ్‌కుమార్

**హైదరాబాద్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:**
దేశానికి రాహుల్‌గాంధీ నాయకత్వం అత్యంత అవసరమని ఎన్ఆర్ఐ కాంగ్రెస్ నేత చింతా ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఈమేరకు శనివారం ఎర్రమంజిల్‌లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నాయత్వాన్ని బలపరిచేందుకు రాహుల్ గాంధీ నాయత్వంలో పనిచేసేందుకు నిర్ణయించుకుని ఇటీవల ఆయన్ను కలిసినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర విభజన తర్వాత గతప్రభుత్వం పదేళ్ల కాలంలో తెలంగాణ ప్రజలను నష్టపరుస్తూ చేసిన అరాచకాలను గుర్తించిన ప్రజలు జాతీయ పార్టీకాంగ్రెస్‌ను బలపరిచి రేవంత్‌రెడ్డి నాయకత్వానికి అవకాశం ఇచ్చారన్నారు. అలాగే జాతీయ స్థాయిలో బిజెపి పార్టీ అవలంభిస్తున్న విధానాలతో దేశవ్యాప్తంగా ప్రజలు తీవ్ర కష్టనష్టాలకు గురై 60ఏళ్ల కాంగ్రెస్ ప్రజాప్రభుత్వాన్ని గుర్తుచేసుకుంటున్నారన్నారు. దేశప్రధానిగా రాహుల్‌గాంధీ నాయత్వాన్ని బలపరుస్తూ తనతోపాటు దేశ ప్రజలందరూ ఎదురుచూస్తున్నాన్నారు. విదేశాల్లో ఉన్నతవిద్య అభ్యసించినతానుసైతం వరంగల్ పార్లమెంట్ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ టికెట్ అశిస్తున్నట్లు ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు.

## 29న భవన నిర్మాణ కార్మికులు ఆందోళనలు

**సైఫాబాద్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక తిరోగమన విధానాలను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న డిమాండ్లను అమలు చేయాలని కోరుతూ ఈ నెల 29న ఆందోళనలు నిర్వహిస్తున్నామని తెలంగాణ బిల్డింగ్ అండ్ కనస్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారగోని ప్రవీణ్‌కుమార్ గౌడ్ తెలిపారు. ఈ మేరకు ఫిబ్రవరి 1, 2 తేదీలలో జాతీయ ఫెడరేషన్ కార్యవర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు 29న దేశ వ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికులు ఆందోళనలు చేపడతారని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భవన నిర్మాణ కార్మికుల న్యాయమైన డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## మాల మహానాడు జిల్లా అధ్యక్షుడిగా శంకర్ నియామకం

**సైఫాబాద్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:**
మాల మహానాడు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా యువజన విభాగం అధ్యక్షుడిగా చేపూరి శంకర్ నియమితులైనారు. ఈ మేరకు శుక్రవారం మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ తనను రంగారెడ్డి జిల్లా మాల మహానాడు అధ్యక్షుడిగా నియమించిన జి.చెన్నయ్యకు ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో మాల మహానాడు పటిష్టత కోసం కృషి చేస్తానని, అన్నదమ్ములుగా మాల, మాదిగల మధ్య కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చిచ్చుపెట్టి విడదీయాలని కుట్రలు చేస్తున్నదని ఆరోపించారు. జి.చెన్నయ్య మాట్లాడుతూ వర్గీకరణకు బిజెపి స్వస్తి చెప్పకపోతే వచ్చే లోకసభ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెపుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు రాజేష్, శ్రీనివాస్, రమేష్, చేపూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## జన్నత్ హుస్సేన్ మృతికి సంతాపం తెలిపిన పద్మారావు

**సైఫాబాద్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:**
నీతి నిజాయితీకి, మానవతా దృక్పథానికి పేరుగాంచిన సీనియర్ రిటైర్డ్ ఐఎఎస్ అధికారి జన్నత్ హుస్సేన్ ఆకస్మికంగా మరణించడం పట్ల రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా తెలంగాణ, ఎపి రాష్ట్రాల చీఫ్ కో-ఆర్డినేటర్ టి.పద్మారావు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. హుస్సేన్ మంచి పరిపాలనాదక్షుడని, వివాదస్పద ఐఎఎస్ అధికారని ఆయన కొనియాడారు. తాను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎపి అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శిగా ఉన్నప్పుడు అనేక సార్లు హుస్సేన్‌ను కలవడం జరిగిందన్నారు. అనేక పదవులు అలంకరించి రాష్ట్ర ప్రజలకు విశేషమైన సేవలు అందించిన జన్నత్ హుసేన్ తెలుగు ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు పద్మారావు సానుభూతి తెలియజేశారు.

## గానగంధర్వ ఘంటసాల పాట చిరస్థాయిగా నిలిచి ఉంటుంది


**- కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు**




కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజును సత్కరించిన దృశ్యం

**చిక్కడపల్లి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:**
తెలుగు జాతి ఉన్నంత కాలం గానగంధర్వ ఘంటసాల పాట చిరస్థాయిగా నిలిచి ఉంటుందని వంశీ సంస్థల అధినేత, కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు అన్నారు. శోభా ఇంటర్నేషనల్ అకాడమి అధినేత్రి శోభారాణి ఆధ్వర్యంలో 'సుస్వరాల సుగంధం-మధుర గీతాల మరందం' పేరుతో గాన కార్యక్రమం శుక్రవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళావేంకటదీక్షితులు కళావేదికలో జరిగింది. ముఖ్యఅతిథిగా వంశీ సంస్థల అధినేత, కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు హాజరై ప్రసంగించారు. గాయనీ శోభారాణి నేతృత్వంలో గాన కార్యక్రమంలో శతాబ్ది గాయకులు, ఘంటసాల పుస్తక సంకలనకర్త చల్లా సుబ్బారాయుడు, ఘంటసాల గళామృతం పుస్తక సంకలనకర్త డాక్టర్ కొల్లూరి భాస్కరావు, బాలకామేశ్వరరావు, చింతలపాటి సురేశ్, అంబాళం శ్రీకాంత్, వేటూరి రమాదేవి, అఖిల, దుర్గాసౌజన్య, శ్యామల తదితరులు పాడిన పాటలు అందరిని మంత్రముగ్దులను చేశాయి.

## విజయ సంకల్ప యాత్ర పోస్టర్ ఆవిష్కరణ



బీజేపి విజయ సంకల్ప యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నియోజకవర్గం కన్వీనర్ శ్రీకర్‌రావు, బీజేపి జిల్లా సెక్రటరీ పులిగోళ్ళ శ్రీనువాస్ యాదవ్.

**యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :**
విజయ సంకల్ప యాత్ర పోస్టర్‌ను నియోజక వర్గం అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్‌రావు ఆవిష్కరించారు. ఈ యాత్రను విజయవంతం చేసేందుకు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో బీజేపి జిల్లా సెక్రటరీ పులిగోళ్ళ శ్రీనువాస్ యాదవ్, ఓబీసి స్టేట్ ఎగ్జిక్యూటివ్ మల్లేష్, నాగరాజు, ఓబిసి కన్వీనర్ వినోద్ కుమార్, ఓబీసి కో కన్వీనర్ సతీష్, కమ్మరి రామకృష్ణ, రాజేంద్ర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## హర్యానా పోలీసులు యువరైతును పొట్టను పెట్టుకున్నారు

**-సోషలిస్టు పార్టీ ఆఫ్ ఇండియా ఖండన**

**-స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలి**



సమావేశంలో మాట్లాడుతున్న సందీప్ పాండే

**సైఫాబాద్, ఫిబ్రవరి23 ప్రభాతవార్త:**
హర్యానాకు చెందిన ఫాసిస్టు పోలీసులు పంజాబ్-హర్యానా రాష్ట్రాల సరిహద్దులో యువరైతు శుభకరన్‌సింగ్‌ను కాల్పుల్లో పొట్టన పెట్టుకున్నారని ఆరోపిస్తూ ఈ నరహంతక దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని సోషలిస్టు పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర కమిటి ప్రకటించింది. ఈ మేరకు శుక్రవారం నాడిక్కడ రాష్ట్ర పార్టీ రాష్ట్ర కమిటి సహాయ కార్యదర్శి ఎర్ర రాజేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సందీప్ పాండే, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోద్రమోని పురుషోత్తం మాట్లాడుతూ తమ డిమాండ్ల సాధన కోసం రైతులు శాంతియుతంగా ధర్నా కార్యక్రమం చేపడితే బరితెగించిన పోలీసులు కాల్పులకు తెగబడ్డారని, పోలీసులను తక్షణమే హత్యానేరం కింద అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సవరణ బిల్లు ద్వారా విద్యుత్ రంగ ప్రైవేటికరణను నిలుపుదల చేయాలని, కౌలు రైతులకు తగిన రక్షణ కల్పించాలని మూడు వ్యవసాయ సాగుచట్టాలను బేసిక్‌గా ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. గతంలో ఢిల్లీ కేంద్రంగా సాగిన చారిత్రాత్మకమైన రైతాంగ పోరాటంలో మరణించిన 750మంది రైతు కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలని, ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న రైతులపై అమానుషంగా కాల్పులు చేయడం ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వం మతతత్వ విధానాలకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆర్.ఝాన్సీ సుభద్రారెడ్డి, గోపాల్, పతంగి, డి.వి.రమేష్‌బాబు పాల్గొన్నారు.

## తెల్లఉప్పలమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు

**చిక్కడపల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:**
బాగ్‌లింగంపల్లి సుందరయ్య పార్కులో ప్రతిష్టింపబడి ఉన్న తెల్ల ఉప్పలమ్మ దేవాలయంలో వాకర్స్ ఇంటర్నేషనల్ చీఫ్ కోఆర్డినేటర్ సంకా మురళీకృష్ణ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు శుక్రవారం నిర్వహించారు. ఉదయం శాస్త్రోక్తంగా దేవాలయంలో పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు. కార్యక్రమంలో వాకర్స్‌క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్.వివేక్, బి.వెంకటస్వామిగౌడ్, క్లబ్ సభ్యులు బబ్లూ పాల్గొన్నారు.

## రూ.6.50లక్షల పవర్‌బోర్డ్ నిర్మాణ పనులు ప్రారంభం




పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ పావనీ వినయకుమార్

**చిక్కడపల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:**
అశోక్‌నగర్ కల్చరల్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆవరణలో నిర్మించిన కమ్యునిటీ హాల్‌లో శుక్రవారం రూ.6.50లక్షలతో నిర్మించతలపెట్టిన పవర్‌బోర్ నిర్మాణ పనులను గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ లాంఛనంగా ప్రారంభించి ప్రసంగించారు. ఇటీవల ఈ ప్రాంగణంలో నూతనంగా కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి తన ప్రత్యేక నిధులతో కమ్యునిటీ హాల్ ప్రారంభించిన విషయం తెలిసిందే. కాగా రూ.6.50లక్షలను కూడా కేంద్ర మంత్రి తన ప్రత్యేక నిధుల నుంచి కేటాయించారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయ కుమార్, అశోక్‌నగర్ కల్చరల్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు రామ్మూర్తి, బి.సూర్యప్రకాశ్, ఐఎస్ఎన్.మూర్తి, సూర్యనారాయణ, బిజెపి గాంధీనగర్ డివిజన్ అధ్యక్షుడు రత్న సాయిచంద్, సీనియర్ బిజెపి నేతలు పి.నర్సింగరావు, ప్రకాశ్‌యాదవ్, ఆకుల సురేందర్, నవీన్‌కుమార్, బిజెవైఎం డివిజన్ అధ్యక్షుడు జి.అరుణ్‌కుమార్, గోపి, సత్యేందర్ పాల్గొన్నారు.

## 27న గ్రేటర్ జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీ సమావేశం

**సైఫాబాద్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:**
గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లి ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటి సర్వసభ్య సమావేశం ఈ నెల 27వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటలకు చిక్కడపల్లిలోని శ్రీత్యాగరాయగాన సభలో జరుగుతుందని సొసైటి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మామిడి సోమయ్య, బొల్లం శ్రీనివాస్ తెలిపారు. ఈ సమావేశానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, ప్రొఫెసర్ ఎం.కోదండరామ్‌లు ముఖ్యఅతిథులుగా హాజరవుతారని, అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రస్తుతం ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అయినా జర్నలిస్టులకు న్యాయం చేయాలని కోరారు. 27న సమావేశానికి సొసైటి సభ్యులందరూ హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల సమస్యలను త్వరలోనే పరిష్కారిస్తామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి హామీ ఇవ్వడం పట్ల వారు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.

## మార్చి3న నగరంలో "ఎల్లో రిబ్బన్ రన్ "




టీషర్ట్ ఆవిష్కరిస్తున్న సినీనటులు శివ, రాశీసింగ్, విమీ బింద్రా తదితరులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:**
ఎండోమెట్రియోసిస్ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని సినీ కథానాయకుడు శివ, కథానాయిక రాశీసింగ్ అన్నారు. ఎండోమెట్రియోసిస్ రోగుల కోసం ప్రారంభించిన ఎండోమెట్రియోసిస్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రన్ నిర్వహించడం అభినందనీమన్నారు. దేశంలో తొలిసారిగా నిర్వహిస్తున్న ఎల్లో రిబ్బన్‌రన్‌ను విజయవంతం చేయాలని కోరారు. ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో మార్చి3 వ తేదీన నెక్లెస్‌రోడ్‌లో నిర్వహించే రన్‌కు సంబంధించిన పోస్టర్, టీషర్ట్, మెడల్స్‌ను ప్రముఖ వ్యాపారవేత్త కరుణాగోపాల్, ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు విమీ బింద్రలతో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా నిర్వాహకులు బింద్రా మాట్లాడుతూ సగటున 10మంది మహిళల్లో ఒకరు ఎండోమెట్రియాసిస్‌తో బాధపడుతున్నారని అన్నారు. దేశంలో దాదాపు 42కోట్లమంది మహిళలు ఈవ్యాధిబారిన పడుతున్నారన్నారు. ఇలాంటి వారికి సాయం అందించాలన్న ఉద్దేశ్యంతోనే ఈస్వచ్ఛంద సంస్థను స్థాపించినట్లు పేర్కొన్నారు. ఈరన్‌కు దాదాపు 3వేలమంది హాజరుకానున్నట్లు వారు పేర్కొన్నారు.

### మార్చి 1న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిచే "విజయసంకల్పయాత్ర'

**చిక్కడపల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ నిర్వహించబోయే 'విజయసంకల్పయాత్ర' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ముషీరాబాద్ నియోజకవర్గం బిజెపి కంటెస్టెంట్ అభ్యర్థి పూస రాజు, గాంధీనగర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు రత్నాసాయిచంద్ పిలుపునిచ్చారు. శుక్రవారం బస్సుయాత్ర విజయవంతం చేయాలని కోరుతూ గాంధీనగర్ డివిజన్ బిజెపి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పూస రాజు, రత్నాసాయిచంద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మార్చి 1న ముషీరాబాద్ నియోజకవర్గంలో బస్సుయాత్రలో కార్యకర్తలు, నాయకులు పెద్దఎత్తున పాల్గొనాలన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ముషీరాబాద్ ప్రబారి వేముల అశోక్, ముషీరాబాద్ కన్వీనర్ ఎం.రమేశ్‌రామ్, డివిజన్ నేతలు టి.గోపాల్, వివిస్టీ రాజు, జి.శ్రీకాంత్, జి.దామోదర్, జి.శ్రీనివాస్, ఎం.ఉమేశ్, వి.నవీన్‌కుమార్, పిఎన్.రావు, ఆకుల సురేందర్, ఎం.శ్రీనివాసరావు, బి.తులసి, కె.సత్యేందర్ పాల్గొన్నారు.

## ఎంఎల్ఆర్ఐటిఎంలో టెక్నికల్ ఫెస్ట్



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న అతిథులు

**దుండిగల్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** నగరశివారు దుండిగల్‌లోని మర్రి లక్ష్మణ్‌రెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్(ఎంఎల్ఆర్ఐటిఎం), ఫార్మసీ కళాశాలలు సాంకేతిక అభివృద్దిలో భాగంగా సంయుక్తంగా నిర్వహిస్తున్న నేష్నల్ లెవల్ టెక్నికల్ ఫెస్ట్ వెలారస్ 2కె24 కార్యక్రమంలో శుక్రవారం ప్రారంభమైంది. ఈసందర్భంగా విద్యార్థులు సాంకేతికపరమైన ఆవిష్కరణలు ప్రదర్శించారు. ప్రధానంగా రోబోటిక్స్, కోడింగ్ అండ్ డిబగ్గింగ్, బిల్డింగ్ అర్కిటెక్చర్, బిజినెస్ ఇ-సమ్మిట్, పేపర్ ప్రజెంటేషన్, వెల్డింగ్, బ్యాటరీ వెహికిల్స్, బ్లడ్‌టెస్ట్, ఐ చెకప్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ పై భవిష్యత్తు ఉపయోగాలను సువివరంగా వివరించారు. కళాశాల డైరెక్టర్ డా.కెవి.రెడ్డి మాట్లాడుతూ ఈఫెస్ట్‌లో వివిధ రాష్ట్రాల నుండి ఇంజినీరింగ్ విద్యార్థుల వినూత్న ఆలోచనలు వారి సామర్థ్యాలను, ప్రతిభను ప్రదర్శించడానికి అవకాశం కల్పించడానికి అనేక టాప్‌క్లాస్ ఈవెంట్‌లు నిర్వహించబడుతాయన్నారు. కార్యక్రమంలో అతిథులుగా బ్రిగేడియర్, పి.గణేశం, శాంత తౌతం, శ్రేయరెడ్డి, ప్రిన్సిపాల్ డా.మురళిప్రసాదద్, ఫార్మసి ప్రిన్సిపాల్ డా.అర్జబ్‌మాలిక్‌లతో పాటు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## లాస్య నందిత మృతికి సంతాపం ప్రకటించిన రాజ్యసభ సభ్యుడు

**సైఫాబాద్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం పట్ల రాజ్యసభ నూతన సభ్యుడు ఎం.అనిల్‌కుమార్‌యాదవ్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోనే యువ ఎమ్మెల్యేలలో ఒకరైన లాస్య నందిత మరణించడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని, ఆమె కుటుంబ సభ్యులకు ఆయన సానుభూతి ప్రకటించారు.

### లోక్‌దళ్ పార్టీ సంతాపం

యువ ఎమ్మెల్యే లాస్య నందిత కారు ప్రమాదంలో మృతి చెందడం పట్ల లోక్‌దళ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకట రాజేశ్వర్‌రావు సంతాపం తెలిపారు. చాలా చిన్న వయసులోనే ఆమె మృతి చెందడం బాధకరం ఉందన్నారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.

### ప్రజా సమస్యలను అధికారులు పరిష్కరించాలి



యూసుఫ్‌గూడ జిహెచ్ఎంసి కార్యాలయంలో సమస్యలపై అధికారులతో జరిగిన సమావేశంలో పాల్గొన్న కార్పోరేటర్ సిఎన్‌రెడ్డి.

**యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :**
ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వాటిని పూర్తి స్థాయిలో పరిష్కరించే దిశగా అధికారులు పనిచేయాలని రహ్మత్‌నగర్ కార్పోరేటర్ సిఎన్‌రెడ్డి అన్నారు. ఇందుకు గాను శుక్రవారం యూసుఫ్‌గూడ వార్డు కార్యాలయంలో డిసి సేవ ఇస్లావత్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. డివిజన్‌లో అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని వాటన్నింటిని పూర్తి స్థాయిలో పరిష్కరించే దిశగా పనులు చేపట్టాలని అధికారులను కోరారు. ఈకార్యక్రమంలో ఏయమ్ వోహెచ్ రవి, ఎస్ఎస్ విజయ్ కుమార్, నాయకులు ఎక్బాల్, మన్సూర్, తదితరులు పాల్గొన్నారు.

## వేధిస్తున్న వ్యక్తిపై పోలీసులకు ఫిర్యాదు చేసిన మహిళ

**నార్సింగి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :**
అసభ్యకర స్పర్శలు, మాటలతో వేధిస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఓ మహిళ నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ జరుపుతున్నామని నార్సింగి ఇన్‌స్పెక్టర్ హరికృష్ణ వివరించారు. గండిపేట మండలం హైదర్షాకోట్ గ్రామానికి చెందిన ఓ మహిళ తమ బంధువే తనను అసభ్యకరంగా తాకుతూ, మాట్లాడుతూ నిత్యం నన్ను వేధిస్తున్నాడని, ఆయనపై తగు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసిందని తెలిపారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు సదరు వ్యక్తిపై 354,506 సెక్షన్‌ల కింద కేసు నమోదు చేసినట్లు వివరించారు. బాధితురాలి ఇంటికి వెళ్లి విచారిస్తామని, నిజంగానే వేధిస్తున్నాడా? ఆస్థి గొడవలు ఏమైనా ఉన్నాయా? వంటి అన్ని కోణాల్లో విచారించి, పూర్తి వివరాలు వచ్చాక వెల్లడిస్తామని ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

## 'ఆత్మ' ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

**-మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ కోదండరామ్**



డైరీని ఆవిష్కరిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్

**చిక్కడపల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో వ్యవసాయ సాంకేతిక నిర్వహణ ఏజెన్సీ కింద (ఆత్మ) కింద పనిచేస్తున్న వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. తెలంగాణ ఆత్మ స్టాఫ్ అసోసియేషన్‌కు సంబంధించిన నూతన సంవత్సరం డైరీ ఆవిష్కరణ కార్యక్రమం అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అడవత్ కృష్ణనాయక్, ఎం.సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కోశాధికారి జ్యోతిలక్ష్మి, ఉపాధ్యక్షురాలు అపర్ణరెడ్డి, సాయిచరణ్, రవీందర్, వినోద, స్పందన, జయంతి, కిరణ్, ఆత్మ ఉద్యోగులు హాజరయ్యారు. ముఖ్యఅతిథులుగా రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎం.కోదండరామ్ హాజరై ఆవిష్కరించి ప్రసంగించారు. రాష్ట్రంలో 'ఆత్మ' ఏజెన్సీలో పనిచేస్తున్న ఉద్యోగులను వ్యవసాయ శాఖలో విలీనం చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఎలాంటి ఇంక్రిమెంట్, పిఆర్‌సీ ఇవ్వడం లేదని, మణిపూర్, సిక్కిం రాష్ట్రంలో ఏ విధంగానైతే ప్రభుత్వంలో విలీనం చేసుకున్నారో అదే తరహాలో తమను కూడా వ్యవసాయ శాఖలో విలీనం చేయాలని అసోసియేషన్ సభ్యులు కోరారు. అనంతరం నూతన సంవత్సరం డైరీని రాష్ట్ర వ్యవసాయ శాఖ అదనపు డైరెక్టర్ గోపి కూడా డైరీని ఆవిష్కరించారు.

## గోపన్ పల్లిలో ఉద్యోగులకు కేటాయించిన ఇళ్ల స్థలాల పంపిణీలో జాప్యాన్ని నివారించాలి

**-మంత్రి శ్రీనివాస్‌రెడ్డికి విజ్ఞప్తి చేసిన సంఘం నాయకులు**



రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి వినతి పత్రాన్ని సమర్పించిన సంఘం నాయకులు

**సైఫాబాద్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:**
గోపన్ పల్లిలో ఉదో ్యగులకు కేటాయించిన ఇళ్ళ స్థలాల పంఎణిలో జాప్యాన్ని నివారించి భాగ్యనగర్ టిఎన్‌జివో గచ్చిభౌలి మాక్స్ హౌసింగ్ సొసైటికి ఇళ్ళ స్థలాలు కేటాయించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వ పెన్ష నర్ల సంఘం విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు శుక్రవారం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కనకం కొమరెల్లి, ప్రధాన కార్యదర్శి తు మూ అశోక్‌రెడ్డి నేతృత్వంలోని ఒక ప్రతినిధ బృందం రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రాన్ని సమర్పించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఇళ్ళ స్థలాలు కేటాయిస్తామని ఇచ్చిన హామీని విస్మరించిందని ఆరోపించారు. గత ప్రభు త్వం ఇళ్ళ స్థలాలు ఇవ్వకపోవడమే కాకుండా 1991లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన స్థలాలను వెనక్కి తీసుకుని అన్యాయం చేసిందని వారు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మానవతా దృక్పథంతో వ్యవహరించి తమకు ఇళ్ళ స్థలాలు కేటాయించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సంద ర్భంగా మంత్రి పొంగులేటి సానుకూలంగా స్పందించి న్యా యం చేస్తామని హామీ ఇచ్చారని వారు తెలిపారు.

## శాస్త్రీయ సంగీతం మనసుకు ఊరట, ప్రశాంతత కలిగిస్తుంది

**-కస్టమ్స్ విశ్రాంత ఉన్నతాధికారి ఎం.శ్రీనివాస్**



సంగీత కళాకారులను సత్కరించిన దృశ్యం

**చిక్కడపల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:**
శాస్త్రీయ సంగీతం మనసుకు ఊరట, ప్రశాంతతతో పాటు వత్తిడి నుంచి ఉపశమనం కలిగిస్తుందని కస్టమ్స్ విశ్రాంత ఉన్నతాధికారి ఎం.శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో ప్రముఖ సంగీత సంస్థ ఆనందమహతీ కల్చరల్ అసోసియేషన్ నిర్వహణలో గురువందనం పేరిట శాస్రీనతయ సంగీతభరిత కార్యక్రమం జరిగింది. ప్రఖ్యాత వీణా వాయిద్య నిపుణులు, విశ్వభూషణ్, వీణావాణి, ఆనందరాజ్యలక్ష్మి చవాన్ శిష్యబృందం వీణాగోష్టి గాన మాధుర్యంతో గురువందనంచేశారు. వీణావాయిద్య గోష్ఠిలో కళాకారిణులు త్యాగరాజు, అన్నమయ్య, ముత్తుస్వామి దీక్షితార్, వెంకటసుబ్బయ్య, పురందరదాసు తదితర వాగ్గేయకారుల శృతిలయబద్దంగా కీర్తనలను వీణపై పలికించారు. మృదంగంపై రాజగోపాల్, ఘటంపై దుర్గాకుమార్, డోలుపై రవిచంద్రబాబు వాయిద్యసహకరించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎం.శ్రీనివాస్ ప్రసంగించారు. ఆనంద రాజ్యలక్ష్మి వీణావాదనలో శిక్షణ ఇచ్చి ఎందరో ప్రతిభావంత కళాకారులను దేశానికి అందిస్తూ, దేశసంస్కృతి సంప్రదాయాల పరిరక్షణలో సహకరిస్తున్నారన్నారు. క్షీరసాగరం వ్యవస్థాపకులు వి.ఆనందమోహన్, బసవతారకం, ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ ప్రముఖ వైద్యులు డాక్టర్ సెంథిల్ రాజప్ప, కర్ణాటక సంగీత గాయని బాలత్రిపురసుందరి, న్యాయవాది విజయకుమార్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా గురువు ఆనంద రాజ్యలక్ష్మి శిష్య బృందం పాదపూజ చేసి సత్కరించారు. కార్యక్రమానికి ఇందిరా హేమ వ్యాఖ్యాత్రిగా వ్యవహరించారు.

## వెన్నెల ఫౌండేషన్ చైర్మన్ వరల్డ్ యూత్ ఫెస్టివల్‌కు ఎంపిక



కిషోర్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు

**దుండిగల్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:**
రష్యాలో జగరనున్న వరల్డ్ యూత్ ఫెస్టివల్‌కు వెన్నెల ఫౌండేషన్ చైర్మన్ కిషోర్ ఆహ్వానం అందుకున్నారు. ప్రతి నాలుగైదు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈఫెస్టివల్ 2021లో జరగాల్సి ఉండగా కోవిడ్ కారణంగా రద్దు చేసి ఈఏడాది నిర్వహిస్తున్నారు. 180 దేశాల నుండి 20వేల మంది యువత పాల్గొనే ఈఫెస్టివల్‌కు కిషోర్‌ను ఎంపికైయ్యారు. వెన్నెల ఫౌండేషన్ ద్వారా కేరళలో వరదలు వచ్చినప్పుడు కిషోర్ తన బృందంతో వెళ్ళి 12రోజుల పాటు సహాక చర్యల్లో పాల్గొని వరద బాధితులను సహాయం చేశారు. లాక్‌డౌన్‌లో 42రోజుల పాటు క్యాంపు నిర్వహించి సొంత ఊర్లకు వెళ్తున్న వేలాది మంది భోజన సహాయం, స్పాన్సర్స్ సహాయంతో బీహార్, కొలకత్తా, మహారాష్ట్ర, ఒడిస్సా, యూపిలకు సుమారు 25 బస్సులను ఏర్పాటు చేసి వారివారి స్వంతస్థలాకు పంపిచారు. అదే విధంగా మేడారం, ఖమ్మం, రంపచోడవరం అడవి ప్రాంతాల్లో నివసించే ఆదివాసుల ప్రాంతానికి వెళ్ళి వారి జీవన విధానాన్ని చూసి వారికి న్యూట్రిషన్స్ ఫుడ్, పిల్లలు సులభంగా చదువుకునేందుకు పోస్టర్స్, బుక్స్, స్పోర్ట్స్ కిట్స్‌ల వంటి అందజేసి వారికి ఎంతో తోడ్పాటునందించారు. కిషోర్ సేవా కార్యక్రమాలను గుర్తించి ఆయన్ని ప్రశంసిస్తూ వరల్డ్ యూత్ ఫెస్టివల్‌కు ఆహ్వానించారు. ఈసందర్భంగా కిషోర్ మాట్లాడుతూ చాల సంతోషంగా ఉందని సేవా కార్యక్రమాలను మరింతగా విస్తరిస్తామన్నారు. ఈమేరకు మేడ్చల్ బిఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు కిషోర్‌ను ప్రత్యేక అభినందిస్తూ తనవంతు సహాకారం అందిస్తానన్నారు.

## బిసిలకు 8ఎంపి సీట్లు కేటాయించాలి

**-బిసిసేన రాష్ట్ర అధ్యక్షుడు బూరుగుపల్లి కృష్ణయాదవ్**



బిజెపి సెక్రటరీ ఉమాశంకర్‌కు వినతిపత్రం ఇస్తున్న కృష్ణయాదవ్ తదితరులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:**
వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిసిలకు 8పార్లమెంట్ సీట్లు కేటాయించాలని బిసి సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణయాదవ్ డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఆపార్టీ సెక్రటరీ ఉమాశంకర్‌ను కలిసి మెమోరండం అందజేశారు. అనంతరం కృష్ణయాదవ్ మాట్లాడుతూ మహబూబ్‌నగర్ ఎంపి సీటున బిసినాయకులు బండారి శాంతికుమార్‌కు కేటాయించాలన్నారు. బిసిల కోట్ల కోసం కుస్తీ పట్టే నాయకులు రాజ్యాధికారంలో న్యాయమైన వాటా దక్కకుండా అడ్డుకుంటున్నారన్నారు. బిసిజపం చేస్తూ బిసిల ఓట్లు దండుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి గొడ్డలి పెట్టు అని మండిపడ్డారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ సీటు రెడ్డి సామాజిక వర్గానికి కేటాయించి తమ బిసివ్యతిరేకతను రేవంత్‌రెడ్డి మరోసారి నిరూపించుకున్నారని, బిఆర్ఎస్ బిజెపిపార్టీలైనా జనాభా ప్రాతిపధికన బిసిలకు పార్లమెంట్ సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు గొడుగు నర్సింహులు, ఎడ్ల రాజు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల మెరుగుకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నాము : ఎమ్మెల్యే



రాజేంద్రనగర్ డివిజన్ గోల్డెన్‌హైట్స్ కాలనీలో సమస్యలపై ఆరా తీస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్.

**చార్మినార్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :**
రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ తెలిపారు. శుక్రవారం సర్కిల్ పరిధిలోని గోల్డెన్‌హైట్స్ తదితర ప్రాంతాలలో సర్కిల్ అధికారులు ఇఇ నాగేందర్, జల మండలి, విద్యుత్ శాఖల అధికారులతో కలిసి ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన ప్రతీ హామీని చేతలలో చేసి చూపిస్తానని తెలిపారు. ప్రజలిచ్చిన అధికారంతో ప్రజల ఇబ్బందులు దూరం చేసేందుకు రేయింబవళ్లూ కష్టపడుతానన్నారు. ముఖ్యంగా తాగునీరు, భూగర్భ డ్రైనేజి, వీధి దీపాలు, పార్కులు, సీసీ రోడ్లు, కమ్యూనిటీహాళ్లు, స్మశాన వాటికలు వంటి మౌలిక వసతుల కల్పనకు తొలి ప్రాధాన్యతనిస్తున్నామన్నారు. ప్రజలు ముందుగా మీ స్థానిక కార్పోరేటర్లకు సమస్యలను తెలియజేయాలని, వారు స్పందించకుంటే నేరుగా నా దృష్టికి తీసుకు రావాలన్నారు. నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ వారి ఇబ్బందులు దూరం చేస్తున్నందుకే ప్రజలు వరుసగా నాలుగో మారు నన్ను ఎమ్మెల్యేగా ఎన్నుకున్నారని తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని మరింత పెంచుకునేందుకు అధిక సమయంను ప్రజలకే కేటాయిస్తున్నానని తెలిపారు.

## ఘనంగా బద్దం బాల్‌రెడ్డి వర్ధంతి



బద్దం బాల్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దేవర

**మెహిదీపట్నం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** కార్వాన్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బద్దం బాల్‌రెడ్డి 5వ వర్ధంతి వేడుకలు గుడిమల్కాపూర్ డివిజన్‌లో ఘనంగా జరిగాయి. జ్యోతి రావుపూలే విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి బిజెపి నాయకులు దేవర వంశీ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బద్దం బాల్‌రెడ్డి బిజెపి పార్టీకి, కార్వాన్ నియోజకవర్గ ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయడంతో పాటు కార్వాన్ ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని ఆయన సంపాదించారన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెల్లాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బోడి అశోక్ కుమార్ యాదవ్, గంగాధర్, శ్రీకాంత్‌సాగర్, సుధాకర్ యాదవ్, సందేశ్ యాదవ్, శ్రీశైలం, రాధా కృష్ణ, నాగరాజు కార్యాకర్తలు ఉన్నారు.

## ఎమ్మెల్యే లాస్య నందిత అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతి కలిగించింది -మాజీ కార్పొరేటర్ శేషకుమారి

**సంజీవరెడ్డి నగర్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త**

కంటోన్మెంట్ శాసనసభ్యురాలు లాస్య నందిత అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చెసిందని అమీర్‌పేట్ మాజీ కార్పోరేటర్ నామన శేషకుమారి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నందిత తండ్రి స్వర్గీయ సాయన్న గత ఏడాది ఇదే నెలలో స్వర్గస్తులవడం ఇదే నెలలో లాస్య నందిత కూడా ఆకస్మికంగా మరణం చెందడం అత్యంత విషాదకరమని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. తండ్రి ఆశయాలను నెరవేర్చేందుకు ప్రజల వెంట నడుస్తూ ప్రజా సేవలో లీనమైన లాస్య నందిత మృత్యువాత పడడం చాలా బాధకరమని, ఆమె మరణ వార్త కుంటుంబానికి, కంటోన్మెంట్ ప్రజలకు తీరనిలోటని అన్నారు.

## 4నుంచి 6వరకు డైరీ పరిశ్రమ జాతీయ సదస్సు





కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరిస్తున్న రాజేశ్వర్‌రావు, కులకర్ణి, కెఆర్‌రావు, బివికె రెడ్డి తదితరులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** ఇండియన్ డెయిరీ అసోసియేషన్ సౌత్ జోన్ ఆధ్వర్యంలో మార్చి4 నుంచి 6వతేదీ వరకు మాదాపూర్‌లోని హైటెక్స్‌లో డైరీ పరిశ్రమ 50వ జాతీయ సదస్సును నిర్వహిస్తున్నట్లు ఐడిఏ తెలంగాణ చాప్టర్ చైర్మన్ సిహెచ్ రాజేశ్వర్‌రావు తెలిపారు. ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈసదస్సులో దేశవ్యాప్తంగా ఉన్న పాడి పరిశ్రమలు నిర్వహించే రైతాంగం, డెయిరీ పరిశ్రమకు సంబంధించిన పారిశ్రావమిక వేత్తలు, నిపుణులు హాజరవుతారని తెలిపారు. పాల ఉత్పత్తులు పెంచడం, నూతన పద్దతులు తదితర అంశాలను చర్చిస్తామన్నారు. ఈసదస్సు ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిధిగా సిఎం రేవంత్‌రెడ్డిని ఆహ్వానించామని తెలిపారు. ఈసమావేశంలో సౌత్‌జోన్ చైర్మన్ డాక్టర్ కులకర్ణి, వైస్ చైర్మన్ డాక్టర్ కెఆర్‌రావు, సభ్యులు డాక్టర్ బివికె రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## మహిళలు పారిశ్రామిక రంగంలో ప్రగతి సాధించాలి : డాక్టర్ సౌమ్యమిశ్ర



మారేడ్‌పల్లి మహిళా సాధికారత జాతీయ సదస్సులో ప్రసంగిస్తున్న జైళ్ళశాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్యమిశ్ర

**కంటోన్మెంట్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** మహిళలు విద్యాపరంగా అభివృద్ధి చెంది సాంకేతిక యుగంలో పారిశ్రామిక వేత్తలుగా బహుళావకాశాలను పొందాలని తెలంగాణ రాష్ట్ర జైళ్లశాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్యమిశ్ర పిలుపునిచ్చారు. శుక్రవారం వెస్ట్‌మారేడ్‌పల్లిలోని విజ్ఞానజ్యోతి ఆర్ట్స్ ఆండ్ సైన్స్ కళాశాలలో నిర్వహించిన సాంకేతిక యుగంలో మహిళా పారిశ్రామికవేత్తల సాధికారతపై నిర్వహించిన జాతీయ సదస్సుకు ఆమే ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యాక్రమంలో కళాశాల కార్యదర్శి శేషగిరిరావు, చైర్మన్ రాజశేఖర్, టీఎస్ రావు, అధ్యక్షుడు డి. సురేష్‌బాబు, విజయ ప్రసాద్ పాల్గొన్నారు.

# చెరువులో నాళాలు కబ్జాలు చేస్తే కఠిన చర్యలు తప్పవు..

### -రంగధాముని చెరువు నాలాను పరిశీలించిన కాంగ్రెస్ శ్రేణులు..



చెరువను పరిశీలిస్తున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

**కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త**

కూకట్‌పల్లి నియోజకవర్గంలో చెరువులు నాళాలు కబ్జాలకు గురవుతున్నాయని కబ్జారాయులపై కఠిన చర్యలు తీసుకుంటామని కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్ హెచ్చరించారు. శుక్రవారం కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బండి రమేష్ రంగధాముని చెరువు నాలాను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూకట్‌పల్లి నియోజకవర్గంలోని చెరువులు కబ్జాకు గురై అన్యాక్రాంతమవుతున్నాయని, గతపాలకుల నిర్లక్ష్యం, అధికారుల నిర్లక్ష్యం వలన బఫర్ జోన్, ఎఫ్‌టిఎల్‌లలో ఆక్రమణలు చోటు చేసుకున్నాయన్నారు. నాలాలను కబ్జా చేయడం వలన వర్షాకాలం వచ్చినప్పుడు వరదలు రావడంతో ఇండ్లలోకి నీరుచేరి ప్రజలు అష్టకష్టాలు పడాల్సిన పరిస్థితిలు నెలకొన్నాయని అన్నారు. నాలాలను చెరువులను కబ్జాలు చేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేదిలేదని అధికారులను హెచ్చరించారు. కూకట్‌పల్లిలోని రంగధాముని చెరువు నాలాను ఎన్ఫోర్స్మెంట్, జిహెచ్‌ఎంసి అసిస్టెంట్ సిటీ ప్లానర్ సమక్షంలో పరిశీలించగా అక్కడి నాల యొక్క శాశ్వత ప్రవాహం నుండి మళ్లించి కొంతమంది బడా వ్యక్తులు, ఏమమీస్వాన్‌లేక్ బిల్డర్స్ నాలపై శాశ్వత కట్టడాలను నిర్మించి కబ్జా చేసారని బండి రమేష్ అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని బాలాజీనగర్ డివిజన్ రంగధాముని చెరువు నాలాను పరిశీలించి రంగధాముని గుడికి సంబంధించిన స్థలం కూడా కబ్జాకు గురైందని త్వరలోన వాటిని బయటకు తీస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, ఏబ్లాక్ అధ్యక్షులు తూము వేణు, బి బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, డివిజన్ అధ్యక్షులు కృష్ణరాజ్‌పుత్, శేరి సతీష్‌రెడ్డి, కె.దినేస్‌కుమార్, సాదుప్రతాప్‌రెడ్డి, రఘు, సునీల్‌యాదవ్, మేకల రమేష్, కుక్కల రమేష్, చున్ను పాషా, నయీమ్, అల్లావుద్దీన్, ఖాజా, అమీర్, మోసిన్, జీషన్, ఇరఫన్, మోహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ కౌన్సిలర్ మత్తల శ్రీరాములు గౌడ్ పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

**నాచారం, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** మాజీ కౌన్సిలర్ మత్తల శ్రీరాములు గౌడ్ అనారోగ్యంతో శుక్రవారం మల్లాపూర్‌లో మృతి చెందాడు. దీంతో విషయం తెలుసుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాల్లాపూర్ కార్పోరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి మత్తల శ్రీరాములు గౌడ్ నివాసానికి చేరుకొని ఆయన పార్థివ దేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. లాస్య నందిత మరణం భాదాకరం..డిప్యూటీ మేయర్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్యనందిత పార్థివ దేహానికి నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, బీఆర్ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్ రెడ్డి శుక్రవారం నివాళులర్పించి ప్రగాడ సానుభూతి తెలిపారు. చిన్న తనంలో ఆమె అకాల మరణం చెందడం ఎంతో భాదను కల్గించిందన్నారు. ఆమె ఆత్మకు శాంతి కలుగాలని భగవంతుడిని వేడుకుంటున్నట్లు చెప్పారు.

## ఎమ్మెల్యే లాస్యనందితకు కాంగ్రెస్ నేతల సంతాపం

**కంటోన్మెంట్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ నియోజకవర్గంలో లాస్య నంది శుక్రవారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. విషయం తెలుసుకున్న కంటోన్మెంట్ కాంగ్రెస్ నేతలు కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ నియోజకవర్గం ఇంచార్జిలు బొల్లు కిషన్, జీవీ గద్దర్ వెన్నెల, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముప్పిడి గోపాల్, డీబీ దేవేందర్, బద్దం బల్వంత్‌రెడ్డి, గజ్వేల్ భరత్, అయూబ్‌ఖాన్, అల్లాడి గౌరిశంకర్, డి. బాబురావు, బాల్‌రాజ్ యాదవ్‌లు లాస్య మరణం పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆమే పార్థివ దేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

**BEFORE THE HON'BLE DEBT RECOVERY TRIBUNAL-II**
**1st Floor, Triveni Complex, Abids, Hyderabad - 500 001.**
**O.A.NO. 314 of 2021**

BETWEEN:
IDBI Bank Limited. ...Applicant
Vs
Mr.Srinivasa Chary Mudumba and others, ....Defendents

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

To
1. M/s.Lorven Credit Services (D3) Rep. By Its Partner Mr.Ch.Venkata Satya narayana Flat.no.102, SVN Towers, H.no. 1-1-379/21.Jawahar Nagar Chikkadpally, HYDERABAD-20 ....Defendents

Please take the summons in the above O.A.no.314/21field by the Applicant for recoveryof money of Rs. 35,52,778.16 against you. The Honble Tribunal Ordered summons to you by way of Paper publication In VARTHA dailynewspaper and posted the matter to 02.04.2024

In accordance within sub-section (4) of section 19of the Act, you, the Defendents are directed as under.
(1) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(2) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(3) You are restrained form dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(4) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and for other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(5) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on 02.04.24 at 10.30 A.M to appear before Debts Recovery Tribunal-11, Floor, Triveni Complex, Abids, Hyderabad. 1, in person or by Advocate dulyinstructed as to why the relief prayed for should not be granted.

Take Notice that in cae of Default the Application will be heard and Determined in your absence

Given under my hand and seal of the Tribunal on this the 20th Feb 2024.By Order of the Tribunal

**Sd/- REGISTRAR**
Debts Recovery Tribunal-11
1st Floor, Triveni Complex, Abids, Hyderabad - 500 001.

# రోడ్డు ప్రమాదంలో ఎమ్మెల్యే లాస్య నందిత మృతి


(మొదటి పేజీ తరువాయి....)

### సాయన్న రాజకీయ వారసురాలిగా..

దివంగత కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న చిన్న కుమార్తె లాస్య నందిత. సాయన్న రాజకీయ వారసురాలిగా రాజకీయ రంగ ప్రవేశం చేశారు. 2023 ఫిబ్రవరిలో సాయన్న మరణించడంతో ఆ స్థానం నుంచి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో లాస్య నందిత పోటీ చేశారు. ఈ టికెట్ కోసం స్థానిక నేతలు కొందరు గట్టి ప్రయత్నాలే చేసినా..నందితపై మాజీ సిఎం కెసిఆర్ నమ్మకం ఉంచారు. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 17,169 ఓట్ల మెజారిటీతో ఆమె గెలుపొందారు. 2015లో కంటోన్మెంట్ బోర్డు నాల్గవ వార్డు సభ్యురాలిగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 2016లో కవాడిగూడ నుంచి లాస్య నందిత కార్పొరేటర్‌గా గెలిచారు. అయితే 2021లో జరిగిన జిహెచ్‌ఎంసి ఎన్నికల్లో మాత్రం ఓటమి పాలయ్యారు. అప్పటి నుంచి తండ్రి సాయన్న వెంటనేఉంటూ నియోజకవర్గంలో మంచి పట్టు పెంచుకున్నారు. గతేడాది సాయన్న అనారోగ్యంతో కన్నుమూయగా, లాస్య నందిత ఇటీవల జరిగినఅ సెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ నుంచి పోటీ చేసి బిజెపి అభ్యర్థి శ్రీగణేశ్‌పై కంటోన్మెంట్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఇక లాస్యనందిత తండ్రి సాయన్న సైతం గత ఏడాది ఫిబ్రవరి 19న మరణించగా..ఇప్పుడు ఏడాదికే కూతురు కూడా మరణించడం ఆ కుటుంబాన్ని మరింత విషాదంలో పడేసింది. అయితే రాజకీయంగా ఎంతో భవిష్యత్తు ఉన్న లాస్య నందిత..ఇలా చిన్న వయసులో దుర్మరణం కావడం పట్ల పలువురు నేతలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. ఫిబ్రవరి 13వ తేదీన నల్లగొండలో మాజీ సిఎం కెసిఆర్ అధ్యక్షతన బిఆర్ఎస్ భారీ బహిరంగ సభ జరిగింది. ఎమ్మెల్యే లాస్య నందిత ఆ సభకు హాజరయ్యారు. ఆ సమయంలో ఆమె ప్రయాణిస్తున్న కారును నార్కట్‌పల్లి వద్ద ఓ టిప్పర్ ఢీకొట్టింది. దీంతో ఎమ్మెల్యే లాస్య నందిత వెళ్తున్న కారు ముందు టైర్ ఊడిపోయింది. ఆ ఘటనలో ఎమ్మెల్యే లాస్య తకు స్వల్ప గాయమైంది. 10 రోజులు తిరగ్గముందే మరో రోడ్డు ప్రమాదంలో ఆమె మృతి చెందారు.

### పగబట్టిన విధి..

ఎమ్మెల్యే లాస్య నందిత గత 60 రోజుల్లో రెండు యాక్సిడెంట్ల నుంచి తప్పించుకున్నారు. అయినా విధి వదల్లేదు. మూడో ప్రమాదంలో మృత్యువు కబళించిందని ఆమె అభిమానులు, కార్యకర్తలు అంటున్నారు. మొదట డిసెంబరు 24న బోయిన్‌పల్లిలోని ఒక ఆస్పత్రి జరిగిన కార్యక్రమానికి హాజరు సందర్భంగా లిఫ్ట్‌లో ఇరుక్కున్నారు. ఓవర్‌లోడ్ అవ్వడంతో లిఫ్ట్ ఒక్కసారిగా గ్రౌండ్ ఫ్లోర్ వరకు దూసుకుపోయింది. ఆ తర్వాత లిఫ్ట్ డోర్లు ఎంత తెరిచినా ఓపెన్ కాలేదు. దీంతో డోర్లను పగలగొట్టి..లాస్య నందితను బయటికి తీయడంతో ఆమె క్షేమంగా బయటపడ్డారు. ఈనెల 13న నల్గొండలో నిర్వహించిన బిఆర్ఎస్ బహిరంగసభ వెళ్లి తిరిగి వస్తుండగా ఆమె కారు ప్రమాదానికి గురైంది.



లాస్య ప్రయాణిస్తున్న కారు ముందు భాగం దెబ్బతింది. కారు టైర్ సైతం ఊడిపోయింది. ఆ ఘటనలో లాస్య నందిత స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఈ ప్రమాదంలో హోమ్‌గార్డు మరణించారు. ఇప్పుడు మూడో యాక్సిడెంట్‌లో ఆమె విధిని తప్పించుకోలేకపోయారు.

### ఏడాదిలోనే తండ్రీ, కూతుళ్ల మరణం..

సరిగ్గా ఏడాది..సాయన్న మరణించి..ఆయన మొదటి వర్ధంతి పూర్తయిన వెంటనే..2024లో..అదే ఫిబ్రవరి నెలలో 23వ తేదీ ఉదయమే సాయన్న కుమార్తె కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత కారు ప్రమాదంలో చనిపోవటం యాదృశ్చికమే అయినా..తండ్రి మరణించిన ఏడాదికి..అదే నెలలో కుమార్తె తిరిగిరాని లోకానికి వెళ్లటాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు కుటుంబసభ్యులు, అభిమానులు. ఏడాది కాలంగా ఆ కుటుంబంటలో వరుసగా జరుగుతున్న ఘటనలే ఇందుకు కారణం. 2023 ఫిబ్రవరి 19వ తేదీన సాయన్న అనారోగ్యంతో చనిపోయారు. నాలుగు రోజుల క్రితమే మొదటి వర్ధంతి. .సంవత్సరీకాన్ని పూర్తి చేశారు కుటుంబ సభ్యులు. ఆ సందర్భంగా పలువురు రాజకీయ నేతలు, కార్యకర్తలు సాయన్న ఇంటికెళ్లి నివాళులు అర్పించి వచ్చారు.

ఎమ్మెల్యే లాస్య పాడె మోసిన హరీశ్‌రావు, తలసాని, ఇతర ఎమ్మెల్యేలు..

ఎమ్మెల్యే లాస్య నందిత అంత్యక్రియలు అధికార లాంఛనాలతో జరిగాయి. ఇంటి నుంచి మారేడ్‌పల్లి శ్మశానవాటిక వరకు అంతిమ యాత్ర సాగింది. బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, కార్యకర్తలు, కంటోన్మెంట్ నియోజకవర్గం ప్రజలు పెద్ద సంఖ్యలో ఈ యాత్రలో పాల్గొని లాస్య నందితకు తుది వీడ్కోలు పలికారు. ఈ అంతిమయాత్రలో మాజీ మంత్రులు హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వరరెడ్డి, పాడి కౌశిక్‌రెడ్డిలు లాస్య పాడె మోశారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడెమోయటం చూసిన అభిమానులు ఒక్కసారిగా భావోద్వేగానికి గురయ్యారు. లాస్య నందిత అమర్ రహే అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఎమ్మెల్యే లాస్య నందిత మరణం వార్త తెలిసినప్పటి నుంచి హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్‌యాదవ్‌లు పోస్టుమార్టం..ఆ తర్వాత ఇంటికి తీసుకురావటం..అంతిమ యాత్ర, అంత్యక్రియలు వరకు దగ్గరుండి పర్యవేక్షించారు.

**GENERAL NOTICE**

It is hereby informed to the General Public that the property original documents of my client **L. Archana and L.V.Gangadhar Sashtry** bearing Sale Deed Document No. 1349 of 1999 dated 19.02.1999 and Gift Settlement Deed Document No. 9011 of 2002 dated 08.10.2002, both registered before Sub-Registrar Uppal (SRO-Uppal) were lost and not found beyond search. If anybody finds these original documents please return the same to the address below:

**Address1:** 3-1-74/3/A, 'Ghantasala Swara Soudham', Opp to Pochamma Temple, Rama Sankar Nagar, Ramanthapur, Hyderabad-500013, Medchal-Malkajgiri District, Telangana State. **Address 2:** Plot No. 550/C, Road No. 92, Jubilee Hills, Hyderabad- 500096, Telangana.

**(sd/-)Y. RAMA RAO**
**Advocate**
# Plot No 550C, Road No 92,
Jubilee Hills, Hyderabad.500096
Ph: +91 98489 11223

**తెలంగాణ ప్రభుత్వం**
**హైదరాబాద్ మహానగర పాలక సంస్థ** GHMC

నిట్ నం.31/GHMC/MPT/EE/2023-24

పని పేరు: సివిల్ పనులు. అంచనా మొత్తం / ECV: రూ. 95.00 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ / చివరి తేదీలు, సమయం : 23-02-2024 మ॥ 01-00 గం॥, 01-03-2024 ఉ॥ 11-10 గం॥ అధికారి పేరు, చిరునామా శ్రీ. పి.సత్యనారాయణ, EE,GHMC, మూసాపేట సర్కిల్-23, సెల్: 9989930362. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ @www.tender.eprocurement.gov.in వద్ద చూడవచ్చును.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, GHMC, మూసాపేట డివిజన్-23.

DIPR.No.-10790-PP/CL/Advt/1/2023-24 తేదీ:23.02.2024

**తెలంగాణ ప్రభుత్వం**
**హైదరాబాద్ మహానగర పాలక సంస్థ** GHMC

34/GHMC/KPC-24/EE/2023-24 తేది : 23.02.2024

నిట్ నం: పైన పేర్కొన్నది. పనిపేరు: అభివృద్ధి సంబంధిత పనులు. అంచనా మొత్తం/ECV : 64.95 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ/చివరి తేదిలు, సమయం: 23.02.2024 మ.3.00గం. 04.03.2024 మ.3.00గం. అధికారి పేరు, చిరునామా: శ్రీ డి.గోవర్ధన్ గౌడ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, GHMC, కూకట్‌పల్లి సర్కిల్-24, సెల్: 9154299633. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ https://tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, కూకట్‌పల్లి సర్కిల్-24, GHMC.

DIPR.No.10852-PP/CL/Advt/1/2023-24 తేదీ: 23.02.2024

**తెలంగాణ ప్రభుత్వం**
**హైదరాబాద్ మహానగర పాలక సంస్థ** GHMC

నిట్ నం. టెండర్ ప్రకటన : 25/E/HD/UPL/GHMC/2023-24 తేదీ: 21.02.2024.

పనిపేరు: 2 పనుల కొరకు. "GHMC, సర్కిల్-2, ఉప్పల్, హబ్సిగూడ, వార్డ్‌నం.8లో ఉప్పల్ స్టేడియం మెట్రో పిల్లర్ నం.916 వద్ద క్యాచ్‌పిట్స్ నిర్మాణం మరియు RCC పైప్‌లైన్‌చే వరద నీటి కాల్వ రీమోడలింగ్ మరియు మరమ్మతులు" ఆదే సర్కిల్‌లో, ఉప్పల్, వార్డ్‌నం.10లో నాగోల్ మెయిన్ రోడ్, మెట్రో పిల్లర్ నం.811 వద్ద క్యాచ్‌పిట్స్ నిర్మాణం మరియు RCC పైప్‌లైన్ వేయడంచే వరద నీటి కాల్వ రీమోడలింగ్ మరియు మరమ్మతులు." అంచనా మొత్తం: రూ.3.00 లక్షలు. బిడ్ స్వీకరణకు చివరి తేదీ, సమయం: 26.02.2024 మ.12.00గం. అధికారి పేరు, చిరునామా: శ్రీ ఎల్. నాగేందర్, EE ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఉప్పల్ డివిజన్ నం.2, GHMC. తదుపరి వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ http://www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.

DIPR.No.10816-PP/CL/Advt/1/2023-24 తేదీ: 23.02.2024 సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఉప్పల్ సర్కిల్-2, GHMC.

**తెలంగాణ ప్రభుత్వం**
**హైదరాబాద్ మహానగర పాలక సంస్థ** GHMC
**ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన**

సంక్షిప్త నిట్ నం. 50/SE(M)/Sec-bad zone/GHMC/ 2023-24 తేది: 22.02.2024

నిట్ నం. పైన పేర్కొన్నది. పనుల సంఖ్య:01 పని. అంచనా మొత్తం (రూ. లక్షలలో) రూ. 129.50. బిడ్స్ స్వీకరణ ప్రారంభ / చివరి తేదీలు, సమయం : బిడ్ దాఖలు ప్రారంభ తేది: 23.02.2024 ఉ॥ 11-00 గం॥ బిడ్ దాఖలు ముగింపు తేది: 26.02.2024 ఉ॥11-00 గం॥ అధికారి పేరు, చిరునామా: SE, సికింద్రాబాద్ జోన్, GHMC , సెల్ నం: 9989930374. తదుపరి వివరాలు @ https://www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.

సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, సికింద్రాబాద్ జోన్, GHMC.

DIPR.No.-10803–PP/CL/Advt/1/2023-24 తేదీ:23.02.2024

# చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరాలి : పట్నం సునీతారెడ్డి

**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 23ప్రభాతవార్త**

పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజలను మోసం చేస్తూ అప్పుల్లో ముంచేసి రాష్ట్రాన్ని ఆదోగతి పాలు జేసిందని వికారాబాద్ జడ్పి ఛైర్‌పర్సన్, చేవెళ్ల పార్లమెంటరీ కాంగ్రెస్ నేత పట్నం సునీతా మహేందర్ రెడ్డి అన్నారు. శేరిలింగంపల్లి నియోజక వర్గ స్థాయి విస్తృత స్థాయి కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశాన్ని నియోజక వర్గ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పలు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్, బీజేపి కార్యకర్తలు కాంగ్రెస్‌పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ముఖ్యంగా చేవెళ్ల ఎంపిగా సునితారెడ్డిని గెలిపించేందుకు కోట్ల దీప్తిరెడ్డి తన ఐటీ ఉద్యోగానికి రాజీనామా చేసి కాంగ్రెస్‌పార్టీ కండువాకప్పుకున్నారు. గోకుల్‌ప్లాట్స్ వాస్తవ్యులు, బీఆర్ఎస్ నాయకులు, మాజీ టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు తన్నీరు ప్రసాద్, మాదాపూర్ డివిజన్ టీడీపీ మహిళా అధ్యక్షురాలు సువర్ణ, గచ్చిబౌలి డివిజన్ గోపన్‌పల్లి నాయకులు, బీఆర్ఎస్ నాయకులు చంద్రమౌళి, నానక్‌రాంగూడకు చెందిన బీజేపీ నాయకులు కైలాష్ సింగ్, శశిగూడ యువకులు జగదీశ్‌లు కాంగ్రెస్‌పార్టీలో చేరారు. వీరిని శేరిలింగంపల్లి కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో పట్నం సునీతారెడ్డి కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వికారాబాద్ జడ్పీ ఛైర్‌పర్సన్, చేవెళ్ల పార్లమంట్ కాంగ్రెస్ పార్టీ నేత పట్నం సునీతారెడ్డి మాట్లాడుతూ..చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరాలని, చేవెళ్ల నుంచి పార్లమెంట్‌కు వెళ్లే అవకాశం ఇస్తే, పార్లమెంట్‌లో మహిళా గొంతుకనవుతానని ఆమె అన్నారు. రాబోయే ఎంపి ఎన్నికల్లో శేరిలింగంపల్లి నియోజక వర్గం పరిధిలో కాంగ్రెస్‌పార్టీకి భారీ మెజార్టీ ఇవ్వాలని ఆమె కోరారు. పదేళ్లలో తెలంగాణ ప్రజలను మోసం చేసిన బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు బుద్ధిచెప్పాలన్నారు.



శేరిలింగంపల్లి నియోజక వర్గ స్థాయి సమావేశంలో మాట్లాడుతున్న చేవెళ్ల పార్లమంట్ కాంగ్రెస్ నేత పట్నం సునీతారెడ్డి

### కాంగ్రెస్‌నేత సురేశ్ సంచలన కామెంట్స్

శేరిలింగంపల్లి నియోజక వర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ బీఆర్ఎస్‌ను విడిచిపెట్టి కాంగ్రెస్‌పార్టీలో చేరేందుకు పావులుకదుపుతున్నారని, గాంధీని కాంగ్రెస్‌పార్టీలోకి రానివ్వబోయని కాంగ్రెస్‌సీనియర్ నేత సురేశ్ గౌడ్ సంచలన కామెంట్స్ చేశారు. ఒక వర్గానికి కొమ్ముకాస్తూ, ఏకపక్షంగా వ్యవహరించే వ్యక్తులను పార్టీలోనికి తీసుకోకపోవడమే మంచిదని హితవు పలికారు. కాంగ్రెస్‌పార్టీ అధిష్టాన నాయకులు ఈ విషయాన్ని పరిగణలోనికి తీసుకుని బీఆర్ఎస్ ఎమ్మెల్యే గాంధీని పార్టీలో చేర్చుకోకపోవడమే శ్రేయస్కరమన్నారు. ఈ సందర్భంగా నియోజక వర్గంలోని ప్రశాంత్‌నగర్, మయూరినగర్, హుడాకాలనీ, మక్తామహబూబ్‌పేట్, మదీనాగూడ తదితర కాలనీల్లోని ప్రజలు తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II, TRIVENI COMPLEX, 1ST FLOOR, ABIDS, HYDERABAD**
**O.A. No. 156 of 2021**

Between:
Bank of Baroda, Asset Recovery Management Branch, Basheerbagh, Hyderabad. .....APPLICANT
AND
1. M/s Tirumala Constructions, Rep. by its Partners and others .....DEFENDANTS

**SUMMONS BY PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEF PRAYED SHOULD NOT BE GRANTED**

To,
1. M/s Tirumala Constructions, Rep. by its Partners Mr.K K V Satyanarayana Raju And Rajesh Madisetti, having its Business Office at Tulip-56, L & T Info City, Gachibowli, Hyderabad, Telangana-500032
And also at:
#1-90/4/B/9/LP, L P Towers, 3rd Floor, Vittalrao Nagar, Madhapur, Hyderabad, Telangana-500081 ....Defendant No.1
2. Mr.K K V Satyanarayana Raju S/o K K V N Varma, Occ: Partner of M/s Tirumala Constructions, Tulip-56, L & T Info City, Gachibowli, Hyderabad, Telangana-500032 ....Defendant No.2
3. Mr.Rajesh Madisetti S/o Kanakaiah Occ: Partner of M/s Tirumala Constructions R/o LIG-103/4, Phase-II, K P HB Colony, Balanagar, Hyderabad-500072
And also at:
H.No. 16-8-31, Kakathiya Nagar, Godavarikhani, Ramagundam, Telangana-505 209 ....Defendant No.3

Please take summon in the above OA No. 156 of 2021 filed by M/S BANK OF BARODA before the DRT-II, Hyderabad for recovery of Rs.32,79,159/- (Rupees Thirty Two Lakhs Seventy Nine thousand and One hundred Fifty Nine only) against the Defendants. The Hon'ble Tribunal ordered summons to the Defendants by way of paper publication in " VAARTHA" Daily newspaper and posted the same on 18.03.2024. In accordance with Sub-Section 4 of Section 19 of the Act, you the Defendants are directed as under:
i) To show cause within 30 days of the service of summons as to why relief prayed for should not be granted.
ii) To disclose particulars of assets other than properties and assets specified by Applicant under serial number 3A of the Original Application.
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the Original Application, pending hearing and disposal of the application for attachment of properties.
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in ordinary course of his business, any other assets over which security interest is created and/or other assets and properties specified by applicant under serial number 3A of the Original Application without the prior approval of the Tribunal.
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with Bank or Financial Institutions holding security interest over such assets.

You are hereby required to show cause on 18.03.2024 at 10:30 Am at Debts Recovery Tribunal-II Hyderabad, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.

Take Notice that in case of default the Application will be heard and determined in your absence.

Given under my hand and seal of the Tribunal on this day of the 15th day of February, 2024.

// By Order of the Tribunal//
REGISTRAR
Debt Recovery Tribunal-II, Hyderabad.

**IN THE COURT OF THE HON'BLE V JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT HYDERABAD**
**O.S.No. 740 of 2024**

Between:
**1.** Sri Venkata Ramana Babu Jandhyala S/o Late Sambasiva Prasad Jandhyala aged about 58 years, Occ: Employee
**2.** Sri Jandhyala Srinivas S/o Late Sambasiva Prasad Jandhyala Aged about 56 years, Occ: Employee
Both Residents of H.No: 8-2-248/A/B/1 Near Chutneys Restaurant, Road No.3, Banjara Hills Hyderabad Telangana 500034. ...Plaintiffs

**And**

**1.** The Mandal Revenue Officer/Tahsildar Sheikpet Mandal Sheikpet, Hyderabad.
**2.** All Concerned

To
All concerned

Whereas the above named Plaintiffs have filed the above numbered suit praying to declare the Plaintiffs as Legal Heir of Late Sambasiva Prasad Jandhyala and late Subba Lakshmi Jandhyala and the above suit is posted to 19.03.2024 for your appearance at 10.30 a.m. If no objections are received on the said date the matter will be decided on merits.

**// BY ORDER OF THE HON'BLE COURT //**
**Smt. TARA SHARMA**
**V. Narotham**
**Advocates**
201, Muralidhar Apartments, West Marredpally Secunderabad - T.S.
Cell: 9849018615

**IN THE COURT OF THE HON'BLE V JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT : HYDERABAD**
**O.S NO. 585 OF 2024**

Between:
1. Mr. kaushik Kumar and Others ...Plaintiffs

**AND**

1. All concerned.
2. The Tahsildar, Shaikpet Mandal ...Defendants

To
All Concerned

Whereas the above-named Plaintiffs have filed the above suit O.S No. 585 OF 2024 on the file of Hon'ble V Junior Civil Judge, City Civil Court, at Hyderabad against All concerned and The Tahsildar, Shaikpet Mandal seeking a relief of declaration to declare the Plaintiffs as legal heirs of Late Anil Kumar.

The Honorable court has posted the matter to 12-03-2024 for objections, if any. If any person or persons have any claim/objection in respect of grant of relief of declaration in favour of the Plaintiffs, they are hereby required to appear before Hon'ble V Junior Civil Judge, City Civil Court at Hyderabad on 12-03-2024 at 10:30 A.M with supporting documents, if any, as otherwise the court would proceed to grant the relief prayed for.

**(ISSUED UNDER THE ORDERS OF THE COURT)**
**B. Vishnu Rao**
**Advocate**
3-6-369/A/18, SVSKL Mansion, Himayath Nagar, Street No. 1
Hyderabad-29, Telangana

## వాహనదారులు రవాణా శాఖ హెల్ప్ డెస్క్ సేవలు వినియోగించుకోవాలి - జిల్లా రవాణా శాఖ కమిషనర్ చంద్రశేఖర్‌గౌడ్

**నార్సింగి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** వాహనదారులంతా రవాణా శాఖ హెల్ప్ డెస్క్ సేవలు వినియోగించుకొని, సత్వర పరిష్కారంను పొందాలని రంగారెడ్డి జిల్లా రవాణా శాఖ కమీషనర్ మామిళ్ల చంద్రశేఖర్‌గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం మణికొండలోని రంగారెడ్డి జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో వాహనదారులకు సత్వర సేవలు అందించడంపై రవాణాశాఖ అధికారులతో ప్రత్యేక సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ఆధునిక పద్దతుల ద్వారా వాహనదారులకు మెరుగైన, సత్వర సేవలు అందించేందుకు రవాణాశాఖ కృషి చేస్తుందని వివరించారు. వాహనదారులు తమ ఫిర్యాదులను ట్రాన్స్‌ఫోర్ట్ తెలంగాణ డాట్ కామ్ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని, వెంటనే సంబంధిత అధికారులు సంబంధించి మీ సమస్య పరిష్కారానికి సహకరిస్తారని తెలిపారు. హెల్ప్‌డెస్క్‌లను మరింత పటిష్టం చేయాలని, టియాప్ పోలియో ద్వారా జరిగే ఆన్‌లైన్ సేవలపై వాహనదారులకు మరింత అవగాహన కలిగించాలని సూచించారు. ప్రభుత్వం విధించిన ఆదాయ లక్ష్యాన్ని సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. అక్రమ రవాణాను అరికట్టడానికి ప్రత్యేక తనిఖీలు కొనసాగించాలని తెలిపారు. రవాణా శాఖ నిబంధనలు ఉల్లంఘించే వాహనాలపై కఠినంగా వ్యవహరించాలని, అవసరమైతే వాహనాలు సీజ్ చేయాలని, పర్మిట్, డ్రైవింగ్ లైసెన్సులను రద్దు చేయాలని స్పష్టం చేశారు. రహదారి భద్రతపై విస్తృతమైన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. వాహనదారులు త్రైమాసిక పన్నులు చెల్లించాలని లేని ఎడల తనిఖీల్లో పట్టుబడితే భారీ జరిమానాలు విధించడంతో పాటు వాహనాలను సీజ్ చేస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్, మల్కాజిగిరిల రవాణాశాఖ అధికారులు వెంకట్‌రెడ్డి, రఘునందన్‌గౌడ్, వాణి, సుభాష్‌చంద్రరెడ్డి, కిరణ్ కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, సుశీల్‌రెడ్డి, నవీన్, సునీత, కృష్ణవేణి, వాసు, శ్రీనుబాబు, శ్రీరాం, రామకృష్ణ, కృష్ణారావ్ తదితరులు పాల్గొన్నారు.



మణికొండలోని రంగారెడ్డి జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ యం.చంద్రశేఖర్‌గౌడ్.

# పార్లమెంట్ ఎన్నికల్లో మూడవసారి అధికారం బిజెపిదే




విజయ సంకల్ప యాత్రలో ఎంపి లక్ష్మణ్, ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి, మాజీ ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, శ్రీరాములు తదితరులు

**సరూర్‌నగర్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి దేశవ్యాప్తంగా 400కి పైగా స్థానాలను సాధిస్తుందని ఆ పార్టీ ఓబిసి మోర్చా జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. కేంద్రం లో మూడవసారి బిజెపి అధికారమేలక్ష్యంగా చేపట్టిన విజయ సంకల్ప బస్సు యాత్ర శుక్రవారం రాత్రి మహేశ్వరం నియోజకవర్గంలోని బాలాపూర్ చౌరస్తా కు చేరుకుంది. ఈ సందర్భంగా యాత్ర ద్వారా విచ్చేసిన రథసారథులు డాక్టర్ కె.లక్ష్మణ్, అసెంబ్లీ బిజెపి ఫ్లోర్ లీడర్, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, చేవెళ్ళ మాజీ ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డిలకు నియోజకవర్గానికి చెందిన రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యుడు, సింగిల్ విండో మాజీ ఛైర్మన్ కొలన్ శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీశ్రేణులు ఘన స్వాగతం పలికాయి. ఈ సందర్భంగా యాత్ర లో లక్ష్మణ్ మాట్లాడుతూ కులం, మతం, వర్గాల పేరుతో రాజకీయం చేసే కాంగ్రెస్‌కు వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడిగే దమ్ము లేదని అన్నారు. పది సంవత్సరాల మోడీ పాలన, 60 సంవత్సరాల కాంగ్రెస్ పాలనపై బహిరంగ చర్చకు కాంగ్రెస్ సిద్ధమా అని ఆయన సవాల్ చేశారు. వచ్చే ఎన్నికల్లో బిజెపి 400కి పైగా సీట్లు సాధించి మూడవ సారి అధికారంలోకి వస్తుందని ఆయన స్పష్టం చేశారు. మాజీ ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నిక ల్లో చేవెళ్ళ నియోజకవర్గంలో బిజెపి జెండా ఎగురవేస్తామని అన్నారు. ప్రధాని నరేంద్రమోడి సుపరిపాలనచూసే తాను బిజెపిలోకి వెళ్ళానని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి అందెల శ్రీరాములుయాదవ్, మీర్‌పేట్, బడంగ్‌పేట్ కార్పొరేషన్ల అధ్యక్షులు పెండ్యాల నర్సింహ, చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి, ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్‌రెడ్డి, నాయకులు గుర్రం మల్లారెడ్డి, ఏనుగు రాంరెడ్డి, మద్ది రాజశేఖర్‌రెడ్డి, కోడూరు సోమేశ్వర్, గాజుల మధు, రాత్లావత్ నీలా రవినాయక్, గోపినాథ్, బచ్చనమోని నర్సింహయాదవ్, కరుణానిధి, రామిడి శూరకర్ణారెడ్డి, వీరకర్ణారెడ్డి, గడ్డం జగన్‌లతోలతో పాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువ ఎమ్మెల్యే లాస్య నందిత మృతి పట్ల మేయర్ పారిజాత విచారం

**సరూర్‌నగర్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో కంటోన్మెంట్ యువ ఎమ్మెల్యే లాస్య నందిత దుర్మరణం చెందడం చాలా బాధాకరమని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి విచారం వ్యక్తం చేశారు. ఎంతో ఉజ్వల భవిష్యత్తు ఉన్న లాస్య అకాల మృతి చెందడం కలచివేసిందని ఆమె ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు లాస్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## వినియోగదారులకు నిరంతర విద్యుత్ సరఫరా : ఎస్ఇ అబ్దుల్ రహమాన్



ప్రసంగిస్తున్న ఎస్ అబ్దుల్ రహమాన్, డిఇ హనుమంతరెడ్డి తదితరులు

**మలక్‌పేట, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** వినియోగదారులకు నిరంతర విద్యుత్ సరఫరాను అందిస్తున్నామని సౌత్ జోన్ విద్యుత్ శాఖ ఎస్ఇ అబ్దుల్ రహమాన్ పేర్కొన్నారు. అస్మాన్‌ఘడ్ విద్యుత్ శాఖ కార్యాలయంలో డిఇ హనుమంతరెడ్డి ఆధ్వర్యంలో వేసవి కార్యాచరణ ప్రణాళిక, రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని విద్యుత్ శాఖ అధికారులు సిబ్బందితో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. సమ్మర్ ప్లాన్‌లో భాగంగా సుమారు రూ.2.43 కోట్లతో వివిధ రకాల అభివృద్ధి పనులను చేపట్టనున్నట్లు వివరించారు. విద్యుత్ అధికారులు, సిబ్బంది విధినిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యరకమంలో డిఇ టెక్నికల్ రహత్ అలీ, ఎడిఇలు రాజేంద్రరెడ్డి, వినోద్, పాండునాయక్, ఇబ్రాన్, ఎఇలు సత్యనారాయణ, ఖాద్రి, విద్యాసాగర్, శ్రీనివాస్, గోవిందరావు, గంగారాం, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## శంకుస్థాపనలు చేసిన సిసి రోడ్ల నిర్మాణాలు ప్రారంభించాలి : టీచర్స్ కాలనీ సంక్షేమ సంఘం



నిరసన వ్యక్తం చేస్తున్న టీచర్స్ కాలనీవాసులు

**సరూర్‌నగర్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని టీచర్స్‌కాలనీ ఫేజ్-1లో గతంలో శంకుస్థాపనలు జరిగిన సిసి రోడ్డు పనులను ప్రారంభించాలని కాలనీ సంక్షేమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. నెలలు గడుస్తున్నా పనులు ప్రారంభించకపోవడాన్ని నిరసిస్తూ సంక్షేమ సంఘం నాయకులు కార్పొరేషన్ ముందు బైఠాయించి ఆందోళన చేశారు. అనంతరం వారు కమీషనర్ చంద్రశేఖర్, డిఇ గోపినాథ్‌లలను కలిసి వినతి పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు జగన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి జెల్లా శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షుడు లక్ష్మన్ నాయక్, సభ్యులు రాజ్‌కుమార్, శ్రీనివాస్ యాదవ్, వెంకట స్వామి, రవినాయక్, వెంకటేశ్ యాదవ్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు భవన్స్ కళాశాలలో ఇంటర్ కాలేజ్ ఈవెంట్-2024 : జిఎస్‌విఆర్‌కె చౌదరి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జి.ఎస్.వి.ఆర్.కె చౌదరి...

**నేరేడ్‌మెట్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** నేడు భవన్స్ కళాశాలలో ఇంటర్ కాలేజ్ ఈవెంట్-2024 నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ జి.ఎస్.వి.ఆర్.కె చౌదరి తెలిపారు. శుక్రవారం నేరేడ్‌మెట్ భవన్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ టెక్నోఫిలియా 3.0 (టెక్ ఫెస్ట్-2024)లో పలు రకాల వాటి అవగాహన కార్యక్రమంతో పాటు విద్యార్థులు చేపట్టిన పలు అంశాలను వివరించడం జరుగుతుందన్నారు. అంతే కాకుండా మార్చి 6వ తారీకు నుండి కళాశాల వార్షికోత్సవ వేడుకలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా యూజిసి చైర్మన్ ప్రొపెసర్ జగదీష్ కుమార్, ఐఐఎంసి డైరెక్టర్ డాక్టర్ సరస్వతిలు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేకర్స్ హైవ్ ఫౌండర్ ప్రవీణ్ వెంపటి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా వారోత్సవాలను విజయవంతం చేయాలి : అమరేందర్‌గౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న రైస్ కో-ఆర్డినేటర్ అమరేందర్‌గౌడ్

**సరూర్‌నగర్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలను విజయవంతం చేయాలని రూరల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సెంటర్ ఫర్ ఎక్స్‌లెన్స్ (రైస్) స్వచ్ఛంద సేవా సంస్థ సీనియర్ కో-ఆర్డినేటర్ అమరేందర్‌గౌడ్ పిలుపునిచ్చారు. విశ్వ యువ కేంద్రం సహకారంతో రూరల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సెంటర్ ఫర్ ఎక్స్‌లెన్స్ ఆధ్వర్యంలో శనివారం బాలాపూర్ చౌరస్తా సమీపంలోని అక్షర టెక్నో పాఠశాలలో ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే వారోత్సవాల జయప్రదం కోసం ర్యాలీ, పోస్టర్ మేకింగ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీని ప్రారంభించిన అమరేందర్‌గౌడ్ మాట్లాడుతూ మహిళా వారోత్సవాల విజయవంతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. కాగా పోస్టర్ మేకింగ్ పోటీల్లో గెలుపొందిన రుక్సానా, చరణ్‌తేజ్, అభిషేక్‌లకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్వేత, సీనియర్ ఉపాధ్యాయులు అనూరాధ, ఉమ, అనేష, సుజాత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హరిజన బస్తీకి చెందిన నిరుపేద కుటుంబానికి వాకర్స్‌టీమ్ చేయూత



ఆర్థిక సహాయం చేస్తున్న వాకర్స్ టీమ్ ప్రతినిధులు

**ఉప్పల్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** ఉప్పల్ డివిజన్ హరిజనబస్తీకి చెందిన వడ్డేపల్లి నరసింహ అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుం సభ్యులకు ఉప్పల్ మున్సిపల్ స్టేడియం వాకర్స్‌బీ టీమ్ ప్రతినిధులు చేయూత అందించారు. ఈ మేరకు వాకర్స్ టీమ్ ప్రతినిధులు అల్వాల్ నాగరాజు, అన్య బాల కృష్ణ, ఎల్లగోని ప్రకాష్‌గౌడ్, వెంకటేష్, శ్రీనివాస్, సురేష్‌గౌడ్, శ్రీనివాస్‌లు రూ.పది వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన వడ్డేపల్లి నరసింహ అకస్మికంగా మృతి చెందారని, అతని కుటుంబాన్ని ఆదుకునేందుకు తమ వంతు చేయూత అందించినట్లు తెలిపారు. వాకర్స్ టీమ్ ఆధ్వర్యంలో పేదలకు తగు సహాయం అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలోవినాయక నగర్‌బస్తీ వాసులు మామిండ్ల రాజు, జగన్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

## చర్లపల్లి సబ్ డివిజన్ పరిధిలో విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు లేకుండా చర్యలు

**కుషాయిగూడ, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** చర్లపల్లి సబ్ డివిజన్ పరిధిలో వేసవిలో ఎలాంటి విద్యుత్ అవాంతరాలు ఎదురవకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ సందర్భంగా చర్లపల్లి సబ్ డివిజన్ కార్యాలయంలో హబ్సిగూడ సూపరిండెంట్ ఇంజనీర్, సైనిక్‌పురి డిఈలతో కలిసి సమావేశం నిర్వహించారు. డిమాండ్‌కు తగినంతగా విద్యుత్ సరఫరా చేసే సామర్థ్యం ఉందని ప్రజా ప్రతినిధులకు వివరించాలన్నారు. అవసరానికి తగినట్టుగా సరఫరాను పెంచుతున్నామని గణాంకాలతో సహా ప్రజల దృష్టికీ తీసుకెళ్లాలన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాలకు అనుగుణంగా చర్లపల్లి సబ్ డివిజన్ పరిధిలో, సూపరిండెంట్ ఇంజినీర్లతో డివిజనల్ ఇంజినీర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గత ఏడాది కంటే ఈ ఏడాది విద్యుత్ డిమాండ్ అధికంగా ఉందని, సరఫరాలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పక్కా ప్రణాళికలు రూపొందించమన్నారు. వినియోగదారులు ఏమైనా ఫిర్యాదులు వచ్చినా పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు.

## రెడీ టు సర్వ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరానికి అపూర్వ స్పందన




వైద్య శిబిరంలో పేర్లు నమోదు చేసుకున్న శివ నేత

**ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** రెడీ టు సర్వ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని శ్రీ భవాని శంకర్ దేవాలయం వద్ద గురువారం నిర్వహించారు. శ్రీ భవాని ఆలయ చైర్మన్ రామ్ రెడ్డి, రెడీ టు సర్వ్ ఫౌండేషన్ తెలంగాణా రాష్ట్ర యువత కమిటీ అధ్యక్షులు శివ నేత ఆధ్వర్యంలో ముత్తూట్ ఫౌండేషన్ సౌజన్యంతో 100 మందికి పైగా ఉచితంగా బిపి, షుగర్, కిడ్నీ, గుండె, లివర్ వ్యాధులకు సబంధించిన రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ ఫౌండర్ శంకర్, పి అశోక్ కుమార్, మధుసుధన్‌రెడ్డి, వీరభద్రరావు, వెంకటేష్, అమర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే బలాల



చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే బలాల తదితరులు

**మలక్‌పేట, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మలక్‌పేట నియోజకవర్గ ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మహిళలకు సుమారు 34 షాదిముబారక్, 14 కళ్యాణలక్ష్మి చెక్కులను అందజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలాల మాట్లాడుతూ షాదిముబారక్, కళ్యాణలక్ష్మి పథకాలతో పేద మహిళలకు ఎంతో లబ్ది చేకూరుతుందన్నారు. మహిళలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ విభాగానికి చెందిన అధికారులు, సిబ్బందితోపాటు పలువురు లబ్దిదారులు పాల్గొన్నారు.

## స్మశానవాటికలో విద్యుత్ స్థంభాలను మార్చాలి

**హయత్‌నగర్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** పెద్దఅంబర్‌పేట నుంచి పసుమాముల వెళ్లేదారిలో ఇరువైపులా ఉన్న స్మశాన వాటికలలో స్నానపు గదుల నిర్మాణం కోసం అడ్డుగా ఉన్న విద్యుత్ స్థంభాలను అక్కడి నుంచి మార్చాలని కోరుతూ కౌన్సిలర్లు సిద్ధంకి కృష్ణారెడ్డి, దండెం కృష్ణారెడ్డి, నాయకులు వద్దేపల్లి విజేందర్‌రెడ్డి, పండుగుల రాజులు ఎఈకి వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఏఈ వారితో కలిసి స్మశాన వాటికలను సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. మున్సిపాలిటి నుంచి స్నానపు గదుల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని తెలిపారు. పనులు ప్రారంభించాలంటే విద్యుత్ స్థంభాలను అక్కడినుంచి మార్చాల్సిన అవసరం ఉందన్నారు.

## దశలవారిగా సమస్యలను పరిష్కరిస్తాం : కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మారెడ్డి



కార్పొరేటర్‌కు సమస్యలను వివరిస్తున్న కాలనీవాసులు

**హయత్‌నగర్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** ప్రాధాన్యత క్రమంలో నిధులను కేటాయించి అభివృద్ధి పనులను పూర్తిచేసి ప్రజలకు సమస్యలు లేకుండా చూస్తానని జీహెచ్‌ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి అన్నారు. మార్నింగ్‌వాక్‌లో భాగంగా ఆయన శుక్రవారం డివిజన్ పరిధి హయత్‌నగర్ ప్రాంతంలోని సిరిహిల్స్ కాలనీలో పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు. కాలనీలో కొంతమేర భూగర్భ డ్రైనేజీ పనులు పూర్తయ్యాయని, మిగిలిన ప్రాంతంలో కూడా డ్రైనేజీ పనులను పూర్తి చేయాలని కోరారు. కాలనీలోని పార్కు స్థలానికి ప్రహరీ నిర్మించడంతో పాటు పచ్చదనాన్ని పెంపొందించి ఓపెన్‌జిమ్ ఏర్పాటు చేయాలన్నారు. అవసరమైన చోట విద్యుత్ స్థంభాలను ఏర్పాటు చేయాలని విన్నవించారు. దీనిపై కార్పొరేటర్ స్పందిస్తూ దశలవారిగా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీనిచ్చారు. కార్యక్రమంలో కాలనీ సభ్యులు రవీందర్‌రెడ్డి, మురళీ, సర్వేశ్వర్‌చారి, శంకర్‌గౌడ్, బాల్‌రెడ్డి, చంద్రం, బీజేపీ నాయకులు ఎల్లారెడ్డి, ప్రవీణ్‌గౌడ్, కడారియాదగిరి పాల్గొన్నారు.

## వక్ఫ్‌బోర్డు చైర్మన్‌కు కోట్ల శుభాకాంక్షలు



అజ్మతుల్లా హుస్సేన్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న కోట్ల శ్రీనివాస్

**సైదాబాద్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** తెలంగాణా రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్‌గా నియమితులైన అజ్మతుల్లా హుస్సేన్‌ను టిపిసిసి కార్యదర్శి కోట్ల శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కోట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో పనిచేసే కార్యకర్తలకు తప్పకుండా గుర్తింపు లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ శ్రీరాములు, టిపిసిసి కార్యదర్శి తాయారు సాది, నాయకులు కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల నిర్మాణం, ఆట స్థలం కొరకు నిధులు కేటాయించాలని గ్రామస్థుల వినతి

**తుర్కయాంజాల్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం ఇంజాపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నిర్మాణం కొరకు స్థలం కేటాయించాలని ఇంజాపూర్ గ్రామస్థులు రెవెన్యూ అధికారులను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంజాపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల 278 మంది విద్యారులు ఉన్నారని 150 గజాలలో పాఠశాల ఉండడంతో ఇరుకు గదుల లోనే చదువుకోవాల్సి వస్తుందని, ఆట స్థలం లేదని ఈ పాఠశాలకు నిధులు కేటాయించి ప్రభుత్వ స్థలం ఏర్పాటు చేసి నూతన భవన నిర్మాణంతోపాటు ఆట స్థలం అభివృద్ధి చేయాలని రెవిన్యూ శాఖ అధికారులను కోరారు.

## అంబర్‌పేట మండల తహసీల్దార్‌గా వీరాభాయ్



తహసీల్దార్ వీరభాయ్‌ని అభినందిస్తున్న నాయకులు

**మలక్‌పేట, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** అంబర్‌పేట మండల తహసీల్దార్‌గా వీరాభాయ్ బాధ్యతలు చేపట్టారరు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన వీరాభాయ్‌ను గ్రేటర్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బాబు శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రేటర్ కాంగ్రెస్ వైస్ ఛైర్మన్ చౌకి రవికుమార్, నాయకులు కొమిరెల్లి రాజశేఖర్‌రెడ్డి, మహ్మద్ గౌస్, రాధాకృష్ణలు కలిసి పుష్పగుచ్చాలను అందజేసి అభినందలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందేలా చూడాలని కోరారు.

## ఎమ్మెల్యే లాస్య నందిత మరణం తీవ్ర విషాదం : ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి



లాస్య నందిత భౌతికఖాయం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మర్రి తదితరులు

**మల్కాజిగిరి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో అకాల మరణం పట్ల మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆమె అకాల మరణం తనను కలచి వేసిందని ఆమె కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. గొప్ప భవిష్యత్ ఉన్న యువ నాయకురాలు లాస్య నందిత ప్రజల మద్దతుతో ఎన్నికై ఇలా అర్ధాంతరంగా మరణించడం చాలా విషాదకరమని ఆవేదన వెలిబుచ్చారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థించారు. అనంతరం కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

## ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఘన సన్మానం : పోల్కం శ్రీనివాస్



భట్టి విక్రమార్కకు మెమోంటోను అందజేస్తున్న శ్రీనివాస్

**మలక్‌పేట, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఓబిసి సెల్ సీనియర్ జనరల్ సెక్రటరీ పోల్కం శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను కలిసి సన్మానించి మెమోంటోను అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ యాదాద్రి లక్ష్మీనర్సింహ్మస్వామి వారి గుండంలో స్నానం చేసే మహిళా భక్తులకు దుస్తులు మార్చుకునేందుకు గదులు లేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించి తగిన చర్యలు చేపట్టాలని సూచించారు.

## సమ్మక్క ఆలయాన్ని దర్శించుకున్న గీత



సమ్మక్క, సారలమ్మను దర్శించుకున్న కార్పొరేటర్ గీత ప్రవీణ్ తదితరులు

**ఉప్పల్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** మేడారంలోని సమ్మక్క, సారలమ్మ ఆలయాన్ని శుక్రవారం చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ సమ్మక్క దయతో చిలుకానగర్ డివిజన్ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆనందోత్సవాలతో ఉండాలని, మాజీ సిఎం కెసిఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నేతలు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, కొండల్‌రెడ్డి, సుక్క కిరణ్, బాలు, రామానుజం, శ్రీనివాస్, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ నియోజక వర్గంలో నేడు బిజేపీ విజయ సంకల్పయాత్ర




సమావేశంలో మాట్లాడుతున్న గోపాల్ గౌడ్ తధితరులు

**నాచారం, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఒక కుటుంబ పాలన పోయి మరో కుటుంబ పాలన వచ్చిందని ప్రజలకు ఇచ్చిన హామీలు ఎక్కడ నెరవేరలేదని మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్‌గౌడ్ ఆరోపించారు. ఈమేరకు ఆయన శుక్రవారం నాయకులు, కార్యకర్తలతో కలిసి నాచారంలో మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న బిజేపీ విజయ సంకల్ప యాత్ర శనివారం ఉప్పల్ నియోజక వర్గానికి రానుందని ఈ యాత్రను అందరు కలిసి విజయవంతం చేయాలని గోపాల్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన రుణమాఫీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. వికసిత్ భారత్ ద్వార మోది ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యాక్రమాలను చేపట్టి అమలు చేస్తుందన్నారు. ఈ యాత్ర ద్వార ప్రజల్లోకి వెళ్లి బిజేపీ గెలుపుకోసం పనిచేస్తామన్నారు. పార్ల మెంట్ ఎన్నికల్లో 17 స్థానాలకు 17 స్థానాలు గెలుస్తామని ధీమ వ్యక్తం చేశారు. మల్కాగిజిరి పార్లమెంట్ స్థానాన్ని అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని మోదికి భహుమానంగా ఇస్తామని చెప్పారు. బీఆర్ఎస్, కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మే ప్రసక్తి లేదన్నారు. నేడు జరుగనున్న విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేసేందుకు అందరు కృషి చేయాలని గోపాల్‌గౌడ్ కోరారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి మునిగంటి రాంప్రదీప్, అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాల్‌చందర్, వైస్‌చైర్మన్ గొరిగె కృష్ణ, డివిజన్ అధ్యక్షుడు మల్క ప్రకాష్, ప్రధానకార్యదర్శి నవీన్‌కుమార్, పాదం వెంకటేష్, లింగం, ఎస్సీ మోర్చ కన్వీనర్ తాళ్లపల్లి వేణు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధిగా కొండ్రు పురుషోత్తం

**తుర్కయంజాల్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధిగా తుర్కయంజాల్ మున్సిపాలిటీ ఇంజాపూర్ చెందిన కొండ్రు పురుషోత్తంను బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ నియమించారు. ఈ సందర్భంగా పురుషోత్తం మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ బాధ్యత ఇచ్చినందుకు సంతోషాన్ని వ్యక్తపరిచారు. రానున్న రోజుల్లో బిజెపి ముందుకు వెళ్లే లక్ష్యంగా కష్టపడి పని చేస్తానని రాష్ట్రంలోని ఎస్సీ వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం చేస్తున్నటువంటి మోసాలన్నింటిని ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రభుత్వాన్ని ఒత్తిడి తీసుకొచ్చే విధంగా కృషి చేస్తానన్నారు. నాకు అవకాశం కల్పించిన బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి, బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు ప్రతాప్, బిజెపి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి, బిజెపి రాష్ట్ర జిల్లా నాయకులందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.